




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

ద్విభాషా దినపత్రిక

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 305 | ఆదివారం 15 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 305 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 SUNDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00


## రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది: ప్రధాని మోదీ



మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా లోక్ సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ఎన్నో విధాలుగా ప్రయత్నించిందని విమర్శించారు. రాజ్యాంక శక్తి, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు. తమ పరిపాలనను చూసి ప్రజలు తమకు వరుసగా అవకాశాలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు అండగా ఉంటామన్నారు. ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందని, ఆ కుటుంబమే ఈ దేశానికి ఎన్నో విధాలుగా నష్టం చేసిందన్నారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖ రాశారని పేర్కొన్నారు. ఆయన తప్పు చేస్తున్నాడని బాబూ రాజేంద్ర ప్రసాద్ చెప్పారని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులను కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మందిని జైళ్లకు పంపించారని, కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. సోనియా గాంధీ కీలక నిర్ణయాలు తీసుకునేవారని మాజీ ప్రధాని మన్మోహన్ అన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.మన దేశ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత దక్కాలన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని తెలిపారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలన్నారు. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్ప విధానమని ప్రధాని అన్నారు. కొంతమంది స్వార్థపరుల వల్ల స్వాతంత్ర్యం వచ్చాక మనం అనేక కష్టాలు పడ్డామన్నారు.

## పోరంకిలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక... హాజరైన సీఎం చంద్రబాబు

- ఎన్టీఆర్ నటించిన తొలి చిత్రం మనదేశం విడుదలై 75 ఏళ్లు
- అత్యంత ఘనంగా సినీ వజ్రోత్సవ కార్యక్రమం
- తారకరామం-అన్న గారి అంతరంగం పుస్తకావిష్కరణ



అమరావతి: విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు సినీ వజ్రోత్సవ వేడుకను కృష్ణా జిల్లా పోరంకిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్టులుగా ఏపీ సీఎం చంద్రబాబు, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. బీజేపీ ఎంపీ పురందేశ్వరి, సీనియర్ నటి జయప్రద, నటుడు కృష్ణంరాజు అర్ధాంగి శ్యామల, సీనియర్ నిర్మాతలు కేఎస్ రామారావు, డి.సురేశ్ బాబు తదితర సినీ రంగ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. న్టీఆర్ తొలి చిత్రం 'మనదేశం' విడుదలై 75 ఏళ్లయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. 'తారకరామం-అన్న గారి అంతరంగం' అనే పేరుతో ఈ కమిటీ ఓ పుస్తకం కూడా రూపొం దించగా... నేటి కార్యక్రమంలో ఆ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు.కాగా, ఎన్టీఆర్ తొలి చిత్రానికి నిర్మాతగా వ్యవహరించిన కృష్ణవేణి కూడా ఈ కార్యక్రమానికి హాజరవడం విశేషం.



3వ పేజీలో

## సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది: సీఎం చంద్రబాబు

అమరావతి: సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించిందని పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు,

## తిరుమల లడ్డూ కల్తీ వెనుక- సిట్ నివేదిక సిద్ధం..!?



అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ ఘటన విచారణ కీలక దశకు చేరుకుంది. సుప్రీం ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. తిరుపతిలోనే మకాం వేసి సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగి స్తున్నారు. లడ్డూ తయారీ కేంద్రం మొదలు..నెయ్యి సరఫరా కంపెనీల వరకు వివరాలు సేకరించారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక నివేదిక సిద్ధం సిట్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సంచలనం రేకెత్తించిన తిరుమల లడ్డూ కల్తీ ఘటన విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఇప్పటికే సీబీఐ జేడీ నేతృత్వంలోని ఏర్పాటైన సిట్ వేగవంతం చేసింది. తిరుమ లలో లడ్డూ తయారీ పోటును పరిశీలిం చింది. కావాల్సిన సమాచారం సేకరిం చింది. తిరుమలకు నెయ్యి టెండర్లు - కాంట్రాక్టర్ల ఖరారు పైన ఆరా తీసింది. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన కంపెనీలను పరిశీలి ంచింది. ఏఆర్ డెయిరీలో విచారణ చేసింది. కొన్ని ఫైల్స్ ను స్వాధీనం చేసుకుంది. అక్కడి సిబ్బందిని విచారణ చేసింది. నెయ్యి సరఫరా చేసిన సమయంలో లారీల డ్రైవర్ల విచారణకు సిద్ధమైంది. ఇప్పటి వరకు విచారణ లో వెలుగులోకి వచ్చిన అంశాలను టీం సభ్యులు సీబీఐ ఉన్నతాధికారుల కు నివేదించారు. తిరుపతి కేంద్రంగా సిట్ తమ కార్యాల యం ఏర్పాటు చేసుకు ంది. అక్కడే టీటీడీ అన్ని వసతులు కల్పించింది.

3వ పేజీలో

## బీజేపీని ద్రోణుడితో పోల్చిన రాహుల్

### రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిపై ఫైర్..



న్యూఢిల్లీ : పార్లమెంట్ లో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో భాగంగ ఇవాళ లోక్ సభలో విపక్ష రాహుల్ గాంధీ మాట్లాడారు. గతంలో తన రెండు ప్రసంగాల్లో అభయ ముద్ర గురంచి మాట్లాడి నట్లు రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అంతా మన రాజ్యాంగాన్ని సుదీర్ఘంగా ఉందని మెచ్చుకుంటు ంటున్నారు. ఒకే సిద్ధాంతంపై ఆధారపడి దీన్ని రూపొందించారు. రాజ్యాంగం తెలిస్తే అంబేద్కర్, నెప్రూ, గాంధీ ఆలోచనలు కనిపిస్తాయన్నారు. ఇవన్నీ శివుడు, గురునానక్, కబీర్, మహావీరుడి నుంచే వచ్చాయన్నారు. ఇది ఆధునిక భారత రాజ్యాంగ పత్రం అన్నారు.ఆరెస్సెస్ అధినేత రాజ్యాంగం గురించి చెప్పిన మాటలతోనే తాను ప్రసంగం ప్రారంభిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. భారతీయుల గురించి రాజ్యాంగంలో లేదని, కానీ మనుస్మృతి బారతీయ ఆలోచనలతో ఉందని అన్నారన్నారు. శతాబ్దాలుగా మనుస్మృతి దేశం ఎలా నడవాలో తెలిపిందన్నారు. కాబట్టి మనుస్మృతే చట్టం అన్నారు.

3వ పేజీలో

## శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు బిగ్ అలర్ట్- భారీ వర్షాలు..

న్యూఢిల్లీ : వరుస అల్పపీడనాలు, తుఫాన్లు తాకిడి కొనసాగుతూ వస్తోంది. ఒకదాని వెంట ఒకటిగా అల్పపీడనాలు ఏర్పడుతూనే ఉన్నాయి దాదాపు రెండు నెలల నుంచి. ప్రతి సంవత్సరం నవంబర్/డిసెంబర్ నెలల్లో బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడటం సహజమే అయినప్పటికీ- ఇప్పుడు దీని తీవ్రత మరింత పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బంగాళాఖాతం ఆగ్నేయ దిశగా ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. చెన్నై సహా కడలూరు, మైలాడుథురై, నాగపట్నం, కరైకల్, చెంగల్పట్టు, విల్లుపురంలల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. తిరువారూరు, తంజావూరు, కాళ్లకురిచ్చి, అరియలూర్, పెరంబలూర్, తిరుచిరాపల్లి, పుదుక్కోట్టై, రామనాథపురం, శివగంగ, తూత్తుకూడి జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తోన్నాయి.ఇదే తీవ్రత అటు కేరళలోనూ నెలకొంది. మూడు జిల్లాలకు వాతవరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లం, పత్తినంథిట్ట జిల్లాల్లో వచ్చే రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. సముద్రంపై చేపలవేటకు వెళ్లకూడదని సూచించింది.వచ్చే రెండు రోజుల్లో తిరువనంతపురం, కొల్లం, పత్తినంథిట్ట జిల్లాల్లో 115.6 నుంచి 204.4 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. అళప్పుజ, కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో 64.5 నుంచి 115.5 మిల్లీ మీటర్ల మేర వర్షం పడొచ్చని పేర్కొంది. ఈ మూడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



చేసింది.వర్షాల తీవ్రత శబరిగిరులపైనా తీవ్రంగా పడింది. ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి ఇక్కడ. ఫలితంగా అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులు ఇక్కట్లకు గురి అవుతున్నారు. వర్షాల తీవ్రతకు కల్వర్టులు పొంగిపోర్లడం, కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడటం, వంటి సంఘటనలు చోటు చేసుకుంటోన్నాయి.గురు, శుక్రవారాల్లో శబరిమలో అత్యధిక వర్షపాతం నమోదైంది. సన్నిధానం- 68, నీలక్కల్- 73, పంబ- 12.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షాల కారణంగా పంబ నదీ పొంగిపొర్లుతోంది. భారీగా వరదపోటుకు గురైంది. నదిలో పుణ్యస్నానాలను ఆచరించే భక్తులకు అప్రమత్తంగా ఉండాలంటూ స్థానిక సిబ్బంది, పోలీసులు మైకుల ద్వారా హెచ్చరిస్తోన్నారు.ఇలాంటి పూర్తి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ అయ్యప్ప స్వామిని భారీ సంఖ్యలో దర్శించుకుంటోన్నారు భక్తులు. భక్తి ప్రపత్తులతో ఇరుముడిని స్వామివారికి సమర్పించుకుంటోన్నారు. శుక్రవారం రాత్రి నాటికి 78, 483 మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

- వైసీపీ నాయకులు ధాన్యం బస్తాలతో వెళ్లి ఫొటోషూట్లు చేశారు
- విమర్శలు గుప్పించిన మంత్రి నాదెండ్ల
- వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించామని వెల్లడి
- చంద్రబాబు, పవన్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుంటారన్న మంత్రి

అమరావతి: 'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట విపక్ష పార్టీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం



ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా శనివారం ఆయన స్పందించారు.రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు.ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## శభాష్ గుకేశ్ !


చదరంగంలో భారత కీర్తి పతాకను సమున్నతంగా ఎగరేసిన గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్‌కు అభినందనలు. సింగపూర్‌లో జరిగిన ఫిడే 18వ ప్రపంచ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో ప్రస్తుత వరల్డ్ చాంపియన్, చైనాకు చెందిన 32 ఏళ్ల ఆటగాడు డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేశ్ చరిత్ర సృష్టించాడు. అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ గెలుచుకున్న ఆటగాడిగా గ్యారీ కాస్పరోవ్ నాలుగు దశాబ్దాల రికార్డును గుకేశ్ బద్దలుకొట్టాడు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక టైటిల్‌ను సాధించిన భారతీయులలో రెండవ ఆటగాడిగా రికార్డుకెక్కాడు. అయిదు సార్లు (2000, 2007, 2008, 2010, 2013) ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన జీనియస్ విశ్వనాథన్ ఆనంద్ తరువాత ఈ టైటిల్ సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా, మూడవ ఆసియా వాసిగా రికార్డుకెక్కాడు. ఆసియాలో ఇప్పటివరకు ముగ్గురే ముగ్గురు ప్రపంచ చెస్ చాంపియన్లు. వీరే విశ్వనాథన్ ఆనంద్, డింగ్ లిరెన్ (చైనా), గుకేశ్. చెన్నైలో విశ్వనాథన్ ఆనంద్ చెస్ అకాడెమీ 'వెస్ట్ బ్రిడ్జ్'లో రెండేళ్ల కఠోర శిక్షణ, అద్భుతమైన ప్రతిభ, అంకితభావం, చివరి క్షణం వరకు పోరాడాలనే కసే అతడ్ని చదరంగంలో ఉన్నత శిఖరాలకు చేర్చాయనడంలో ఏమాత్రం అతిశయం లేదు. ఈ పద్దెనిమిదేళ్ల గ్రాండ్ మాస్టర్ ఇప్పుడు కోట్లాది మంది యువ చెస్ ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచాడు. 14 రౌండ్ల ప్రపంచ చెస్ టైటిల్ కోసం ప్రస్తుత చాంపియన్ డింగ్ లిరెన్‌ను సవాల్ చేసిన గుకేశ్ మొదటి రౌండ్‌లో ఓటమి చవిచూసినప్పటికీ చెక్కు చెదరని మనో నిబ్బరంతో ఆట కొనసాగించాడు. తరువాతి రెండు రౌండ్లు డ్రా చేసుకుని నాలుగో రౌండ్‌లో విజయం సాధించడం ద్వారా స్కోరును సమం చేశాడు. మ్యాచ్‌పై పట్టు కోసం ఇరువురూ తీవ్రంగా పోరాడారు. పోటాపోటీ వ్యూహాలతో 13వ రౌండ్ ముగిసే సరికి చెరో ఆరున్నర పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలిచారు. దీంతో చివరి 14వ రౌండ్ నిర్ణయాత్మకంగా మారింది. కీలకమైన ఫైనల్ రౌండ్‌లో నల్ల పావులతో ఆడిన గుకేశ్ 58 ఎత్తుల్లో తన ప్రత్యర్థిని చిత్తు చేసి టైటిల్ చేజిక్కించుకున్నాడు. గేమ్ డ్రా దిశగా మరలుతున్న సమయంలో 55వ ఎత్తులో డింగ్ బిషప్‌ను తప్పుడు స్థానంలో ఉంచి పొరపాటు చేశాడు. దానిని అడ్వాంటేజ్‌గా తీసుకున్న గుకేశ్ ఇక వెనుదిరిగి చూడలేదు. ఆ తరువాత మూడు ఎత్తుల్లోనే ప్రత్యర్థికి చెక్ పెట్టాడు. డింగ్‌కు ఓటమిని అంగీకరించడం మినహా మరో గత్యంతరం లేని స్థితి కల్పించాడు. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ పోరు ఇద్దరు ఆసియన్ల మధ్యే జరగడం ఇదే మొదటిసారి. చెన్నైలో పుట్టిన గుకేశ్ మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాయి. ఆయన తండ్రి డాక్టర్ రజనీకాంత్ ఇఎన్‌టి నిపుణులు, తల్లి పద్మజ మైక్రోబయాలజిస్టు. గుకేశ్‌కు చిన్నప్పటి నుంచే చదరంగం పట్ల మక్కువ ఎక్కువ. తొమ్మిదేళ్ల ప్రాయంలోనే ఆసియా స్కూల్ ఆఫ్ చెస్ చాంపియన్‌షిప్ అండర్ 9 విభాగంలో విజేతగా నిలిచాడు. 2018లో ప్రపంచ యూత్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను, ఆ తరువాత ఆసియా యూత్ చెస్ చాంపియన్‌షిప్‌ను సాధించాడు. 2017లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అతి పిన్న వయస్కుడైన మూడవ గ్రాండ్ మాస్టర్ హోదా సాధించాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ 18 ఏళ్ల వయసులో ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్ టైటిల్ సాధించడం అనితర సాధ్యం. ప్రపంచ చదరంగ చరిత్రలో విశ్వనాథన్ ఆనంద్, గుకేశ్ పేర్లు సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి. ఇటీవల కాలంలో మరికొందరు చిచ్చర పిడుగులు కూడా ముందుకు రావడం చదరంగంలో భారత్ రారాజుగా వెలుగొందుతుందన్న ఆశావహ పరిస్థితి కనిపిస్తోంది. గుకేశ్‌తో బాటు టాప్ 15 ర్యాంకుల్లో ఉన్న గ్రాండ్ మాస్టర్స్ అర్జున్ ఎరిగైసి, ఆర్. ప్రజ్ఞానంద వంటి యువ ఆటగాళ్లలో ప్రపంచ చాంపియన్లుగా ఎదిగేందుకు అవసరమైన ప్రతిభాపాటవాలు పుష్కలంగా ఉన్నాయి. చెస్‌లో ఇటువంటి యంగ్ జీనియస్‌లకు గుకేశ్ విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

## శ్రీ గౌతిమరాయ స్వామికి వారికి ప్రత్యేక పూజలు



రామసముద్రం.డిసెంబర్ 14 రాయల్ జర్నలిజం. రామసముద్రం ఉలపాడు పంచాయతీ దిన్నేపల్లి సమీపంలో మోరుకొండలో వెలసియుండు గెలితిమరాయ స్వామి ఆలయము నందు శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు గోవింద నామస్మరణలతో ఆలయం ప్రాంగణం మారుమోగింది. స్వామివారికి ఉదయాన్నే అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి స్వామి వారికి మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



రామసముద్రం డిసెంబర్ 14 రాయల్ జర్నలిజం. రామ సముద్రం మండల కేంద్రంలోని చెంబకూర్ రోడ్డు లో ఉండు శ్రీ శనీశ్వర స్వామి ఆలయము నందు శనివారం కావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. స్వామి వారికి ఉదయాన్నే అభిషేకం నిర్వ హించి నువ్వులతో మంచి నూనె నల్లని వస్త్రముతో దీపాలు వెలి గించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం భక్తుల కు దర్శన భాగ్యం కల్పించి మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగరాజా చారి, భక్తులు పాల్గొన్నారు.

## నీటి సంఘం ఆయకట్టు ఎన్నికలలో 8 స్థానాలలో అధికార పార్టీ ఏకగ్రీవం...

రామసముద్రం మండలంలో ప్రభుత్వ ఆదేశాల తో నీటి సంఘం ఆయకట్టు కు సంబంధించి నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యేందుకు పంతాలు, పట్టింపులు ఉండకపోవడంతో పాటు, ప్రభుత్వ పరంగా ప్రోత్సాహక బహుమతి కూడా ఉంటుందని గ్రామాల్లో రైతులకు తెలియజేసి చెరువు లు బాగుపడితే రైతన్న లకు ఉపయోగం ను ఆయకట్టు దారులందరికి తెలియజేసి వారి అందరి నిర్ణయం శనివారం ఎన్నికలు నిర్వహించారు.

**నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్లు**

(1).రామసముద్రం అగ్రహారం చెరువు కి సంబంధించి నీటి సంఘ ఎన్నికలలో చైర్మన్గా పాలాబత్తిని వెంకటాచలపతి ఎన్నికయ్యారు.(2).పెద్దకురపల్లి పంచాయతీ సందూరు చెరువు కు సంబంధించి శంకర్ రెడ్డి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.(3). కాప్పల్లి పంచాయతీకి సంబంధించి పాయి చెరువు చైర్మన్గా ఎస్ సుబ్రహ్మణ్యం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (4). ఆర్ నడింపల్లి వడ్డివాని చెరువు చైర్మన్గా ఈశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.(5). చొక్కాడ్లపల్లి పంచాయతీ కనగాని చెరువుకి సంబంధించి సోమనాథ్ రెడ్డి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (6).ఊలపాడు పంచాయతీ ఊలపాడు చెరువుకి సంబంధించి చెంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (7) మూగవాడి పంచాయతీ గొల్లపల్లి చెరువు అమరప్ప చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (8).మాలేనత్తం పంచాయతీ ఉప్పన్నెల్లి చెరువుకి సంబంధించి సుధాకర్ రెడ్డి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ 8 చెరువులకు సంబంధించి అందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికైన వారు ఎమ్మెల్యే షాజహాన్ భాషకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.మా పైన మరింత బాధ్యత పెరిగిందని బాధ్యతతంగా రైతులకు మరింత సేవ చేస్తామని తెలిపారు. రామసముద్రం ఎస్సై వెంకటసుబ్బయ్య ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గౌడ్,నడింపల్లి రమేష్,నాయకులు చిన్న స్వామి, కృష్ణంరాజు, రాజస్వామి,జావిద్ భాష, పాలకోవా కృష్ణమూర్తి, వెంకటేష్, లోకనాథ్ రాజు, టేకుపల్లి రమణ, మట్లవారిపల్లి రైస్ మిల్ వెంకటరమణారెడ్డి, కృష్ణప్ప,వేణుగోపాల్, రెడ్డప్ప, ఆర్ నడింపల్లి వాలిరెడ్డి, రమేష్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఎల్ శివ, రమణప్ప,రూపేష్ రెడ్డి,లోకేష్, రెడ్డప్ప రెడ్డి,మహేష్ రెడ్డి, శ్రీనివాస్,





గెలుపొందిన వారిని అభినందించారు.ఎన్నికల సజావుగా నిర్వహించిన అధికారులు మండల తహసీల్దార్ నిర్మల దేవి, ఎంపీడీవో భాను ప్రకాష్, ఎంఈఓ హేమలతవ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్,ఏపీవో గౌరీ శంకర్, హౌసింగ్ ఏఈ,పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ,సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువు నీటి వినియోగం అధ్యక్షుడుగా బిజేపి గంగిరెడ్డి : పోతుగుంట రమేష్ నాయుడు

రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట డిసెంబర్ 14:లఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఒంటిమిట్ట చెరువు నేటి వినియోగం అధ్యక్షుడుగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు గంగిరెడ్డి ఎన్నుకోవడం జరిగింది అంతకుముందు సభ్యుడిగా జరిగిన 20 ఓట్ల మెజార్టీ గెలుపొందడం జరిగింది అనంతరం గెలిచిన సభ్యులు తో కలిసి చైర్మన్ ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు గంగారెడ్డికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపి అనంతరం మాట్లాడుతూ ప్రజల మనసులు గెలుచుకుని ఎన్నికలలో పోటీ చేసి 20 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన గంగిరెడ్డి కి ప్రత్యేక



అభినందనలు తెలిపారని ఒంటిమిట్ట కోదండ రామాలయం రాష్ట్రంలోని అతి ప్రసిద్ధిగాంచిన ఆలయమును దాని ఆనుకొని ఉన్న ఒంటిమిట్ట చెరువు మీ నాయకత్వంలో ఎంతో సుందరంగా రైతులకు సాగునీరు త్రాగునీరు లభించే విధంగా చూసుకోవాలని ఎన్డీఏ ప్రభుత్వంతో మాట్లాడు చెరువుకు సంబంధించిన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి నాయకులు పేరూరు కొండయ్య గురూజీ వర్మ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ వెంకటరామరాజు బిజెపి నాయకులు అనంతరాజు కళ్యాణ్ రుద్రరాజు భాను ప్రకాష్ రాజు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చిన్న పోలు వెంకటరామిరెడ్డి కట్టా యానాదయ్య ముమ్మడి వెంకట కృష్ణారెడ్డి లంక రామిరెడ్డి ఎంపీ వెంకటరామిరెడ్డి వీరంతా పాల్గొన్నారు

## నిమ్మనపల్లిలో ఎట్టకేలకు సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు సజావుగా జరిగాయి



నిమ్మనపల్లి డిసెంబర్ 14 రాయల్ జర్నలిజం:నిమ్మనపల్లి లో కుమార అహోబిలం నాయుని చెరువు, బహుద రిజర్వు ప్రాజెక్టు, కొండా వంక చెరువు, కోమటి వాని చెరువులకు ఎన్నికలు నిర్వహించారు. మధ్యాహ్నం వరకు ఓటర్లందరూ టిసిలను ఎన్నుకోగా మధ్యాహ్నం మూడు గంటల నుండి టిసిలలో నుండి అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎన్నుకొన్నారు. బహుద ప్రాజెక్టు అధ్యక్షుడిగా కూరపర్తి దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా టి నాగరాజా లను ఎన్నుకొన్నారు. కుమార అహోబిలం బాలనాయిని చెరువు అధ్యక్షుడిగా జాఫర్ అలీ ఖాన్, మద్దూరి వెంకటరమణ ఎన్నికయ్యారు. తబలంలోని కోమిటి వారి చెరువు అధ్యక్షుడిగాకడపల గురు ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా బోడెప్ప గారి వెంకటరమణ మరియు కొండా వంక చెరువుకు అధ్యక్షుడిగా పుంగనూరు రమణ ఉపాధ్యక్షుడిగా కడపల జగన్నాథం ను ఎన్నుకొన్నారు. కొంతమేర ఉద్రిక్త వాతావరణం ఏర్పడినప్పటికీ ఎస్ఐ తిప్పేస్వామి సిఐ రమేష్ గార్ల చొరవతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.అనంతరం అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన వారు షాజహాన్ భాషకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

## లేగ దూడల పోటీ ప్రదర్శన




రాయల్ జర్నలిజం ( కాకుమాను) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంయుక్తంగా మండల పరిధిలోని గరికపాడు గ్రామంలో లేగ దూడల పోటీ మరియు ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహించారు. గరికపాడు గ్రామం పశు వైద్యశాల నందు ఈ కార్యక్రమానికి తమ లేగ దూడలతో పలువురు హాజరై పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ పశువైద్యశాల నిడుబ్రోలు వైద్యులు టి కేశవరావు పాల్గొని పోటీలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన లేగ దూడలతో పాల్గొన్న వారికి బహుమతులు, ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు కేశవరావు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న పశు వైద్య కేంద్రాల్లో పాడి రైతాంగానికి అవసరమైన వెద ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నట్లు కావున పాడి రైతాంగం గణనీయంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు తమ పశు వైద్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల వైద్యులు బి శేఖర్, ఉదయగిరి పరమాత్మ, పఠాన్ చిన్న గౌస్ ఖాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# సామాన్య ప్రజల పక్షానే కూటమి ప్రభుత్వం: నల్లమిల్లి



అనపర్తి (రాయల్ జర్నలిజం )సామాన్య ప్రజల కార్మికుల సంరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బలభద్రపురం బ్లూ క్రాఫ్ట్ ఇండస్ట్రీస్ యాజమాన్యానికి - కార్మికుల మధ్య నెలకొన్న సమస్యపై చర్చల అనంతరం ఆయన మాట్లాడుతూబ లభద్రపురంలో నెలకొల్పిన బ్లూ క్రాఫ్ట్ ఇండస్ట్రీస్ పేరుతో నడుస్తున్న ఈ పరిశ్రమ గతంలో దేవీ కార్న్ గా, ఆతర్వాత గాయత్రీగా, ఇప్పుడు బ్లూక్రాఫ్ట్ పేరుతో నడుస్తున్న ఈ సంస్థకు మూడు యాజమాన్యాలు మారాయి. ఈ పరిశ్రమపై ఆధారపడి 119 మంది పర్మినెంట్ వర్కర్స్ గత 25 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తూ వివిధ ప్రణాళికలతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాం లో ఈ ఫ్యాక్టరీని మూసేసి మిషనరీని బయటకు తరలించాలని ప్రస్తుత యాజమాన్యం సంకల్పించడం దానిని కార్మికులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఆనాడు కార్మికులకు అండగా కమ్యూనిస్ట్ నాయకులు నిలవడం జరిగింది. నాటి ప్రభుత్వ పెద్దలెవరూ వర్కర్స్ కి సహాయసహకారాలు అందిం చకపోగా యాజమాన్యానికి అండగా నిలిచారన్నారు. ఎన్నికలకు ముందు మేము స్పందన కార్యక్రమం కోసం కలెక్టరేట్ కి వెళ్లడం అదే సమయంలో అక్కడ ఈ కార్మికులు అంతా ఉండటం 2014-19 సమయంలో వారికి వచ్చిన మరో సమస్యను మేం పరిష్కరించిన పరిచయం ఉండటంతో వారంతా వచ్చి మమ్మల్ని కలసి సదరు సమస్య గురించి మాకు తెలియజేయడం జరిగిందన్నారు. నాటి నుండి ఈ విషయం మేం జోక్యం చేసుకుని స్పందన కార్యక్రమాలలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ఎన్నికల తర్వాత కాకినాడ అసిస్టెంట్ లేబర్ కమీషనర్ దగ్గర జరిగిన హియరింగ్ కి గానీ డిప్యూటీ కమీషనర్ దగ్గర హియరింగ్ గానీ అటెండ్ అవడం జరిగింది. జిల్లా కలెక్టరుగారు దృష్టికి తీసుకువెళ్ళి కార్మికశాఖ అధికారులచే పునర్విచారణ చేయమని ఆదేశించేలా కోరడం జరిగిందన్నారు.ఈలోపుగా యాజమాన్యం కూడా ఇరువురికీ నష్టం లేకుండా పరిష్కరించమని కోరడంతో ఈరోజు అందరి సమక్షంలో కమ్యూనిస్టు నాయకుల సమక్షంలో చర్చలు జరిపి రెండు మూడు ప్రతిపాదనలు ఆలోచి ంచడం చేశామన్నారు. ఇక్కడ ఉన్న మిషనరీని తరలించి కార్మికులకు పెద్దమొత్తంగా కాంపెన్సేషన్ ఇప్పించడం ఒక ప్రతిపాదన వేరే యాజమాన్యానికి సేల్ చేసి ఫ్యాక్టరీని తిరిగి ఇదే వర్కర్స్ తో కంటిన్యూ చేయడం మరొక ప్రతిపాదన చేసామన్నారు. కార్మికుల అభిప్రాయం మేరకు ఇదే తరహా ప్లాంట్ లను రన్ చేస్తున్న వేరే యాజమాన్యాలతో మాట్లాడి వారు టేకోవర్ చేసేలా కృషి చేసి కార్మికులను సంరక్షించేలా పెద్దలందరూ నిర్ణయించడం జరిగింది. అందువలన ప్రస్తుతం చర్చలు వాయిదా వేసి టేకోవర్ చేసే ఇంట్రస్ట్ ఉన్న యాజమాన్యాలను గుర్తించి ఆ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రయత్నించమని చెప్పమన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ వెనుక- సిట్ నివేదిక సిద్ధం..!?

(మొదటి పేజీ తరువాయి)

నెయ్యి సరఫరాలో లోపాల పైన ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. అదే విధంగా నెయ్యి సరఫరా చేసే కంపెనీలే సరఫరా చేసాయా.. మధ్యలో ఇతర కంపెనీల జోక్యం ఉందనే ఆరోపణల పైన చెక్ పోస్టుల నుంచి సమాచారం సేకరించారు.అదే విధంగా తిరుమలకు చేరిన నెయ్యి శాంపిల్స్ లాబ్ లో ఏ విధంగా పరిశీలన చేస్తున్నారు... నాణ్యత ఏమేర నిర్ధారణ అవుతుందనే అంశాలను పరిశీలించారు. ఇక, తిరుపతిలో మకాం వేసిన సిట్ టీం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ డైరెక్టర్‌కు వివరాలు తెలిపారు. అంతకుముందు టీటీడీ ఈవో శ్యామలరావును సిట్ సభ్యులు కలిసారు. దర్యాప్తుకు కావాల్సిన సమాచారం కోరింది. నెయ్యి కొనుగోలుకు సంబంధించి విచారణలో తేలిన అంశాలతో ప్రాథమిక నివేదిక సిద్దం చేసిన సిట్.. ఉన్నతాధికారులను నివేదించినట్లు సమాచారం.

# బీజేపీని ద్రోణుడితో పోల్చిన రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మాటలన్నీ సావర్కర్ వే అన్నారు. భారత రాజ్యాంగాన్ని పక్కకుబెట్టేలా ఆయన పుస్తకం రాశా రన్నారు. ఈ మాటలకు మీరు కట్టుబడి ఉంటారా అని బీజేపీని ఆయన ప్రశ్నించారు.పెరియార్, బసవన్న, పూలే, అంబేద్కర్, గాంధీ గురించి మాట్లాడేందుకు బీజేపీ ఆలోచిస్తోందని, కానీ వీరి కంటే ముందు భారత్ ఎలా ఉందో ఇప్పుడు అలాగే తిరిగి మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ సందర్భంగా ద్రోణాచార్యుడు, ఏకలవ్యుడి కథను రాహుల్ సభలో వినిపించారు. ద్రోణాచార్యుడు ఏ విధంగా అయితే ఏకలవ్యుడికి కీలకమైన బ్రొటనవేలు తీసుకున్నాడో అలాగే బీజేపీ ఇప్పుడు దేశ ప్రజల వేలును తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని రాహుల్ విమర్శిం చారు.అదానీకి ధారావిని రాసిస్తారని, ఇందుకోసం అక్కడి చిన్న వ్యాపారుల బొటనవేలు తీసేస్తా రని బీజేపీని ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలో నిజాయితీగా వ్యాపారం చేసుకునే వ్యాపారుల వేళ్లను అదానీ కోసం తీసేసుకుంటారన్నారు. లేటరల్ ఎంట్రీ పేరుతో పేదల వేళ్లు తీసేసుకుంటున్నారని విమర్శించారు. ఏకలవ్యుల తరహాలో దేశంలో యువత వివిధ పరీక్షల కోసం సిద్ధమయ్యే వారని, ఉదయం లేచి పరుగులు తీసేవారని, కానీ అగ్నివీర్ తెచ్చి వాళ్ల వేలు కోసేశారన్నారు.ఇవాళ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని, వాళ్లు మద్దతుధర అడుగుతుంటే అదానీ, అంబానీ కోసం వాళ్ల వేళ్లు కోసేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. దేశంలో గుత్తాధిపత్యం ఉండాలని, అగ్నివీర్ ఉండాలని రాజ్యాంగంలో ఎక్కడా రాసిలేదన్నారు. హత్రాస్ లో బాలిక ను గ్యాంగ్ రేప్ చేసిన వాళ్లు బయట తిరుగుతు న్నారని, కానీ బాలిక కుటుంబాన్ని ఇంట్లో పెట్టి నిర్బంధించారన్నారు. గ్యాంగ్ రేప్ కు గురైన బాలిక అంత్యక్రియలు కూడా జరగనివ్వ లేదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న యూపీలో రాజ్యాంగం అమలు కావడం లేదని, మనుస్మృతి అమలవుతోందన్నారు. హత్రాస్ బాలిక కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలిం చకపోతే ఇండియా కూటమి స్వయంగా ఆ పని చేస్తుందన్నారు.సంభాల్ లో మసీదు వివాదం జరిగితే ఐదుగురు దీంతో సంబంధం లేని అమాయకుల్ని కాల్చిచంపేసారని రాహుల్ ఆరోపిం చారు. ఓ మతాన్ని మరో మతంతో గొడవలు పెట్టాలని, దళిత కుటుంబాన్ని ఇంట్లో నిర్బంధిం చాలని రాజ్యాంగంలో ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దేశంలో రాజ్యాంగం అమలు చేయాలనేది ఇండియా కూటమి డిమాండ్ అన్నారు. బీజేపీ ఎవరెవరి వేళ్లను ఎక్కడ కోసిందో తాము కుల గణన చేసి నిరూపిస్తామన్నారు. అలాగే 50 శాతం రిజర్వేషన్ల గోడను కూడా ఇక్కడే బద్దలు కొడతామన్నారు.

# నీటి సంఘం ఎన్నికలలో కూటమి హవా



మండపేట(రాయల్ జర్నలిజం) మండపేట నియోజకవర్గం లో శనివారం నిర్వహించిన సాగు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో టిడిపి, జన సేన,బిజెపి కూటమి తన సత్తా చాటింది. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వే గుళ్ళ జో గేశ్వరరావు , జన సేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ లు తమ దైన శైలి లో ఈ ఎన్నికల్లో వ్యూహం చేశారు. రైతు నాయకులకు పగ్గాలు అప్పజెప్పారు. నియోజకవర్గం లో మొత్తం 13 సంఘాలు వున్నాయి. అన్ని సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు లతో బాటు సభ్యులంతా కూటమి కి చెందిన వారే ఏకగ్రీవం అయ్యారు. ఎన్నికయిన సభ్యులు అధ్యక్షులు, మండపేట టిడిపి కార్యాలయం కు చేరుకొని సంబరాలు చేసుకున్నారు. కాలేరు, కూర్మాపురం, చెల్లూరు, తాతపూడి, వల్లూరు, కేశవరం, పసలపూడి, ఏడిద, పాలతోడు, అంగర, మాచర నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. కృతజ్ఞతలు తెలిపారు. వారందరినీ ఎమ్మెల్యే వేగుళ్ళ పూలమాలలతో, దుశ్శాలువాలతో సత్కరించారు. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండపేట నియోజకవర జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నేతలను ఆయన అభినందించారు. టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. భారీగా కొత్త సభ్యత్వాలకు తోడుగా పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదైనట్లు చంద్రబాబు తెలిపారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ.. "పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు. పనితీరు ఆధారంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ వల్లే ఏ పదవైనా అని గ్రహించి ప్రవర్తించాలి. కష్టపడనిదే ఏదీ రాదనే విషయం ప్రతిఒక్కరూ గ్రహించాలి. ప్రజలు, పార్టీకి సేవ చేయకుండా పదవులు ఇమ్మనడం సరికాదు. కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు అయ్యామని నిర్లక్ష్యం చేస్తున్నారు. పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు" అని చంద్రబాబు అన్నారు.

# ఈనెల 16వ తేదీన ముఖ్యమంత్రి పోలవరం పర్యటన



ఏలూరు/పోలవరం, రాయల్ జర్నలిజండిసెంబర్, 14 : ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పోలవరంలో శనివారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో అధికారులతో పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఉదయం సుమారు 10. 45 ని.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకుంటారని, అనంతరం డయాఫ్రమ్ వాల్, తదితర ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం అధికారులతో కలిసి పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్షించి, పనుల వేగవంతం చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమయ్యేలా ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ముందుగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డయాఫ్రమ్ వాల్, తదితర నిర్మాణ ప్రాంతాలలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబందించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పనుల ప్రగతిపై ప్రాజెక్ట్ ఇంజినీర్లు కలెక్టర్ కు వివరించారు. ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని ప్రదేశలలో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు సిఈ నరసింహ మూర్తి, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, ఏ .ఆర్. డిఎస్పీ చంద్ర శేఖర్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు అవగాహన సదస్సు..



సీతానగరం (రాయల్ జర్నలిజం) మండలంలోని రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలోని జ్ఞాననిధి విద్యానికేతన్ స్కూల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రసన్న లక్ష్మి మంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యలక్ష్మి లీడ్ ఎకనామిక్ అడ్వైజర్ అలాగే మోహన్ ఎకనామిక్స్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎంతో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే ముందుగా తల్లిదండ్రులు వారికి తగిన క్రమశిక్షణ అలవాట్లు చేయడం ద్వారానే సాధ్యమవుతుందని . అలాగే విద్యార్థులు తల్లిదండ్రుల నుంచే కాకుండా స్కూల్లో ఉపాధ్యాయులు గొప్ప శిక్షణ ఇవ్వడంతో పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులకు మంచి బుద్ధులతో పాటు అలవాట్లను నేర్పాలని, అందులో భాగంగా పెద్దలను గౌరవించడం ,ఉపాధ్యాయులను తోటి వారిని స్నేహితులను మంచిగా స్నేహభావంతో ఉండడం అటువంటి అలవాట్లను తీర్చిదిద్దాలని , పిల్లల భవిష్యత్తు దాంతో ఎంతో గొప్పగా ఉంటుందని ఆ తరువాత స్కూళ్లలో ఉపాధ్యాయులు నేర్పే పద్ధతులు ,బోధించే విధానాలు, బట్టి పిల్లలు మరి అంత తెలివితేటలతో మరింత మెరుగైన విద్యను అభ్యసిస్తారని ,దానికి ఉపాధ్యాయులు (విద్యార్థుల ) పిల్లలపై అత్యంత ప్రేమతో వారిని బోధిస్తే వారు ఎంతటి మొండి పిల్లలు అయినా ఉపాధ్యాయుల మాటలతో మెరుగైన విద్యను నేర్చుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థు సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అన్ని తరగతుల విద్యార్థులు ఆయా దేశ నాయకుల చిత్రపటాలతో అలాగే పాఠ్య పుస్తకాల్లోని కొందరి జీవిత చరిత్రను చాట్లపై పెట్టి విద్యార్థులు అందరికీ ప్రదర్శనగా ఉంచారు .దానితో కొందరు మహానుభావుల చిత్రపటాలు ఉంచడంతో తెలియని పిల్లలకు వారి జీవిత చరిత్రను తెలుసుకునే అవకాశం కలిగిందని తల్లిదండ్రులు అన్నారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ హాస్పిటల్ సేవలు అభినందనీయం

## ఉచిత వైద్య శిబిరం రెండేళ్ల వార్షికోత్సవంలోఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం) :ప్రతి రెండో శనివారం పేదలకు మెడికల్ క్యాంపుల ద్వారా శ్రీకృష్ణ హాస్పిటల్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక ఆర్ఆర్ పేటలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించి15 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అలాగే గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న టువంటి ఉచిత వైద్య శిబిరం రెండేళ్ల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే బడేటి. రాధా కృష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హాస్పిటల్ యాజమాన్యం గత రెండేళ్లుగా ప్రతీ నెల రెండవ శనివారం నాడు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తోంది. ఉచిత వైద్య శిబిరం రెండేళ్ల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. కృష్ణ పేదలకు చేస్తున్న సేవలను అభినందించారు. వైద్య వృత్తి సేవా భావంతో కూడుకున్నదని, డాక్టర్ కృష్ణ హాస్పిటల్ మాదిరిగా సేవా గుణం ఉన్నవాళ్లే ఈ వృత్తి లోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. అందరు డాక్టర్లు రోగులకు సేవ చేయడంలో డాక్టర్ కృష్ణ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ కృష్ణ స్ఫూర్తితో ప్రతి హాస్పటల్లోనూ ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. శ్రీ క్రష్ణ హాస్పిటల్ ఒక్కొక్క మెట్టు అధిరోహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిందన్నారు. శ్రీకృష్ణ హాస్పిటల్ లో నెలకు ఒకసారి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఈ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వేలాది మంది రోగులకు ఖరీదైన పరీక్షలు, మందులు ఇస్తున్నందుకు అభినందనలు తెలిపారు. నెలకు రెండుసార్లు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డాక్టర్ కృష్ణకు సూచనలు చేశారు. శ్రీకృష్ణా హాస్పిటల్ ను త్వరలో విశాలమైన భవనంలో ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఆస్పత్రి అభివృద్ధికి తన సహకారం పూర్తిగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. డాక్టర్ బి కృష్ణ మాట్లాడుతూ తన తండ్రి ఆశయాల మేరకు పేద ప్రజలకు సేవ చేస్తానని, సేవాభావం గల బడేటి చంటి నాయకుల ఆశీస్సులు తనకు ఎల్లకాలం ఉండాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే బడేటి చంటిని డాక్టర్ బి. కృష్ణ లక్ష్మీ దంపతులు సత్కరించారు. శ్రీకృష్ణ హాస్పిటల్స్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే బడేటి చంటి ఆవిష్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా మందుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్ఆర్ పెదబాబు, డాక్టర్ కొడాలి రామ్ , డాక్టర్ కె రవి కిరణ్, డాక్టర్ గౌరీపతి, డాక్టర్ దిలీప్, డాక్టర్




రోహిత్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ( 327 ) డిస్కం అధ్యక్షుడు భూక్యా నాగేశ్వరరావు నాయక్, టిడిపి నేతలు బోద్దాని శ్రీనివాస్, నగర ప్రముఖులు, హాస్పిటల్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుతో భావితరాలకు భరోసా..

- పర్యావరణ పరిరక్షణకూ గొప్ప మేలు
- ప్రతి ఒక్కరూ పునరుత్పాదక ఇంధనం దిశగా అడుగేయాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,**(రాయల్ జర్నలిజం) ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇంధన పొదుపు చర్యలు పాటిస్తూ భావి తరాలకు భరోసా కల్పించాల్సిన అవసరముందన్నారు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ. రాష్ట్ర ఇంధన శాఖ - ఇంధన పరిరక్షణ మిషన్ (ఎస్ఈసీఎం), జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల




(డిసెంబర్ 14 - 20) ప్రత్యేక ర్యాలీని విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంధన పొదుపుపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, మన భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేలా ఇంధన వనరులను బాధ్యతతో వినియోగించాలన్నారు. సంప్రదాయ శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగంతో కలిగే అనర్థాలను సరైన విధంగా అర్థం చేసుకొని పర్యావరణానికి తద్వారా మన ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా మళ్లాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను నెం.1లో నిలపాలన్నారు. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ పథకంపై క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘ మహిళలకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఇంధనాన్ని ఆదాచేసే గృహోపకరణాలను వినియోగించాలని.. 5 స్టార్ రేటెడ్ ఉపకరణాలు, ఎల్ఈడీ బల్బులు వాడటం వల్ల కరెంటు బిల్లు చాలా తగ్గడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సమయంలో ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమాలతో పాటు వర్క్‌షాప్‌లు, వెబినార్లు, విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ




వివరించారు. ఏపీసీపీడీసీఎల్ సీజీఎం ( ఓ అండ్ ఎం) సాంబశివరావు.. విద్యుత్ పొదుపు చర్యలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో కలిగే ప్రయోజనాలు, ఊర్జావీర్ కార్యక్రమం పరిధిలో విద్యుత్‌ను ఆదా చేసే ఉపకరణాల వినియోగం తదితరాలను వివరించారు. అదేవిధంగా ఎనర్జీ ఆడిట్ జీఎం విజయకృష్ణ.. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర విద్యుత్, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్‌ల గురించి వివరించారు. మన దైనందిన జీవితంలో ఇంధన సంరక్షణ చర్యలను పాటించి, రేపటి తరాలకు ఆదర్శంగా నిలవాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ.మురళీమోహన్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీల విజేతకు కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి బహుమతులు అందించారు. ఇంధన పొదుపు, పీఎం సూర్యఘర్ పై కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్నవారితో ఇంధన పరిరక్షణ-సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# ధాన్యం మిల్లుల్ని తనిఖీ చేసిన జెసి సేతు మాధవన్



**గంట్యాడ,**((రాయల్ జర్నలిజం)పలు రైస్ మిల్లలను జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ధాన్యం తూకం, అన్లోడింగ్ పై ఆరా తీశారు. జాయింట్ కలెక్టర్ ముందుగా గంట్యాడ మండలంలోని శ్రీనివాస, కనకదుర్గ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. తూకం విషయంలో ఆ మిల్లుల పై వచ్చిన ఆరోపణపై ప్రశ్నించారు. అన్లోడింగ్ పై ఆరా తీశారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు



తీసుకుంటామని స్పష్టం చేశారు. మురపాక రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. గజపతినగరం మండలంలో వాసవి రైస్ మిల్లును కూడా జెసి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ట్రక్ షీట్లు పెండింగ్ లేకుండా చూడాలని జెసి ఆదేశించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ మీనా కుమారి, ఆయా మండలాల తాసిల్దారులు, డీటీలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.


# మొబైల్ ఆధార్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్ నాగరాణి

**భీమవరం,**(రాయల్ జర్నలిజం)మొబైల్ ఆధార్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.డిసెంబర్ 17 నుండి 20 వరకు మరల డిసెంబర్ 26 నుండి 28 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక క్యాంపుల్లో 0 - 6 సంవత్సరం పిల్లలందరికీ కొత్త ఆధార్ కార్డు నమోదు, బయోమిక్ అబ్రహం బయోమెట్రిక్ అప్డేట్, మెన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్లను చెప్పడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొత్తం 90 ప్రత్యేక ఆధార్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్లు అంగన్వాడీ కేంద్రాలవారీగా షెడ్యూల్ తయారు చేసి ఆధార్ క్యాంప్ ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రూరల్ మండలాలవారీగా ఆచంట -2, ఆకువీడు -2, అత్తిలి -3, భీమవరం -6, యలమంచిలి -4, గణపవరం -5, ఇరగవరం -3, కాళ్ల -4, మొగల్తూరు -4, నరసాపురం -3, పాలకొల్లు -4, పాలకోడేరు -3, పెంటపాడు - 2, పెనుగొండ -3, పెనుమంట్ర -3, పోడూరు - 4, తాడేపల్లిగూడెం -4, తణుకు -2, ఉండి -3, వీరవాసరం -4 గ్రామాలలో, పట్టణాల వారీగా భీమవరం -4, నరసాపురం -4, పాలకొల్లు -3, తాడేపల్లిగూడెం -3, తణుకు -6 వార్డులలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను అంగన్వాడి కేంద్రములలో పిల్లలు



అందరూ సద్వినియోగం చేసుకొని కొత్త ఆధార్ కార్డు నమోదులు మరియు డేటా అప్డేట్ చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సుందరీకరణ చిత్రాలను తిలకించిన కమిషనర్




**నెల్లూరు,**(రాయల్ జర్నలిజం) స్థానిక నగరపాలక సంస్థ పరిధిలోని ముత్తుకూరు జంక్షన్ ఫ్లై ఓవర్ సుందరీకరణ పనుల్లో భాగంగా జరుగుతున్న పెయింటింగ్ చిత్రాలను కమిషనర్ సూర్యతేజ శనివారం పరిశీలించారు. అనంతరం స్థానిక బట్వాడి పాలెం కూడలిలోని ప్రజా మరుగుదొడ్లను ఇంతవరకు ప్రారంభించకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానందుకు అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు వాటిని వెంటనే ప్రారంభించి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన సిమెంట్ స్తంభాలు రోడ్లపై ఉండటాన్ని గమనించిన కమిషనర్ వాటిని ఆయా ప్రాంతాల నుంచి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# సీఎం. ఆర్. ఎఫ్ తో..
# ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నాం

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**ఒంగోలు**(రాయల్ జర్నలిజం) సీఎం.ఆర్.ఎఫ్ తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామన్నారు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి. కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.




# దైవ చింతనలో చంద్రన్న..!

**డోకిపర్రు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు**

**గుడ్లవల్లేరు మండలంలో పీ4 విధానంలో భాగస్వామ్యం కావాలని మేఘా కృష్ణారెడ్డిని కోరిన సీఎం**

**మండల పరిధిలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు అంగీకరించిన కృష్ణారెడ్డి**

(రాయల్ జర్నలిజం) ఆలయానికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ.వీ కృష్ణారెడ్డి దంపతులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయం నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 'వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కృష్ణారెడ్డి దంపతులు బాగా అభివృద్ధి చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో పేదరిక నిర్మూలనకు గురించి ప్రస్తావించాం. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం, దేశంలో ఏపీ అగ్రభాగాన ఉంటాయి. జమిలి విధానంలో భాగంగా దేశంలో ఎన్నికలన్నీ ఒకసారి జరిగితే అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుంది. మూడు నెలలకు ఒకసారి దేశంలో ఎన్నికలు జరుగుతూ ఉంటే పాలకులు ఎన్నికల కోసమే పని చేయాల్సి ఉంటుంది.' అని అన్నారు. పీ4 విధానంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకోవాలని కృష్ణారెడ్డికి సీఎం చంద్రబాబు సూచించగా ఆయన అంగీకరించారు. ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని పేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు పారిశ్రామిక వేత్తలు తోడ్పాటునందించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.







రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# భగవద్గీత అమ్మకాల్ని అడ్డుకున్న టీడీపీ ఎమ్మెల్యే మాధవి-బీజేపీ ఉపాధ్యక్షుడి ఫైర్..



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందులో భాగస్వాములైన టీడీపీ-జనసేన కలిసి ఉన్నట్లు కనిపిస్తున్నా, బీజేపీ మాత్రం చాలా కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యే విశాఖ బీజేపీ నేతలు తమ పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఫొటోల్ని అధికారిక కార్యక్రమాల్లో పెట్టకపోవడంపై మండిపడుతూ ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. ఇదే క్రమంలో తాజాగా ఓ టీడీపీ మహిళా ఎమ్మెల్యే చేసిన పని బీజేపీకి మంట పుట్టిస్తోంది.గుంటూరులో తాజాగా ఇస్కాన్ సభ్యులు రోడ్డుపై భగవద్గీత పుస్తకాలు అమ్ముతుండగా స్థానిక టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి అడ్డుకున్నారు. వారు రోడ్డుపై పుస్తకాలు అమ్మడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో బీజేపీ తీవ్రంగా స్పందించింది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఈ మేరకు గల్లా మాధవి చర్యను తప్పుబడుతూ ఓ ట్వీట్ పెట్టారు.ఇందులో ఆయన "పుస్తకాలు అమ్మే హక్కు మీకు ఎవరు ఇచ్చారు అంటూ ఇస్కాన్ సభ్యులను రోడ్డు మీద నిలదీయడం ఏంటి గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి గారు? మీరు తెలిసి చేశారా, తెలియక చేశారో సమాజానికి తెలియదు. తక్షణమే మీరు ఈ తప్పును సరిదిద్దుకోవాలి" అన్నారు. మొన్న విజయవాడ వరదల సమయంలో ఇస్కాన్ సంస్థ లక్షలాది మంది ఆహారం, వస్త్రాలు పంపిణీ చేసిన గొప్ప సేవా సంస్థ అని, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అభినందించారని గుర్తుచేశారు.వాళ్లు దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించి, అన్ని సౌకర్యాలును , ఉద్యోగాలను , హోదాలను త్యాగాలు చేసి ప్రభు సన్యాసి జీవితాన్ని కొనసాగిస్తున్నారని విష్ణు తెలిపారు. భగవద్గీత ప్రచారంలో బాగంగా ఇస్కాన్ స్వామీజీలు పుస్తకాలు ద్వారా భగవద్గీతను సమాజానికి పరిచయం చేయడం ఓక సాధనమన్నారు. మన దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇది ఓక ధార్మిక సంస్థగా వారు చేసే ముఖ్యమైన పని అన్నారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని విష్ణు విమర్శించారు.పుస్తకాలు అమ్మే హక్కు మీకు ఎవరు ఇచ్చారు అంటూ ఇస్కాన్ సభ్యులను రోడ్డు మీద నిలదీయడం ఏంటి గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి గారు? మీరు తెలిసి చేశారా, తెలియక చేశారో సమాజానికి తెలియదు. తక్షణమే మీరు ఈ తప్పును సరిదిద్దుకోవాలి.

# ఒక వ్యక్తి ఒకే బ్యాంకులో.. 2 సేవింగ్స్ అకౌంట్లు తీసుకోవచ్చా?




అమరావతి :ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా బ్యాంకులో అకౌంట్ ఉండాలి? ప్రస్తుతం ప్రతి ఒక్కరికి సేవింగ్స్ అకౌంట్ ఉంటుంది. కొందరికి రెండు మూడు ఖాతాలు ఉంటాయి. అయితే, అవి వివిధ బ్యాంకుల్లో తీసుకుని ఉంటారు. మరి ఒక వ్యక్తి ఒకే బ్యాంకులు రెండు లేదా మూడు సేవింగ్స్ అకౌంట్లు తీసుకోవచ్చా? బ్యాంక్ రూల్స్ ఏం చెబుతున్నాయి? దాదాపు ప్రతి ఒక్కరికీ బ్యాంకులో పొదుపు ఖాతా ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు బ్యాంక్ ఖాతా ఉండాల్సిందే. సాధారణంగా పొదుపు ఖాతాలు తీసుకుంటారు. వ్యాపారం కోసం అయితే కరెంట్ ఖాతా తీసుకుంటారు. రెగ్యులర్ లావాదేవీలకు ఉపయోగపడతాయి. సేవింగ్స్ ఖాతాలు తమ డబ్బులను నిల్వ చేసుకునేందుకు ఉపయోగిస్తారు. పొదుపు ఖాతాలను డబ్బులను ఎప్పుడైనా, ఎన్ని సార్లైనా విత్ డ్రా చేసుకోవచ్చు. బ్యాంక్ ఖాతా అంటే సేవింగ్స్ అకౌంట్ అనే అంతా భావిస్తారు. కొందరికి ఒకటికి మించి ఖాతాలు ఉంటాయి. అయితే, అవి వేరు వేరు బ్యాంకుల్లో తీసుకుని ఉంటారు. వివిధ అవసరాల నిమిత్తం ఇలా చేయాల్సి వస్తుంది.మరి ఒక వ్యక్తి ఒకే బ్యాంకులు రెండు, మూడు సేవింగ్స్ అకౌంట్ తీసుకోవచ్చా? అనేది ఎప్పుడైనా ఆలోచించారా? ఒకే బ్యాంకులు ఒకటికి మించి పొదుపు ఖాతాలు తీసుకోవచ్చు. చాలా బ్యాంకులు అకౌంట్స్ మెయింటెయిన్ చేసేందుకు లిమిట్ పెట్టవు. వివిధ ప్రయోజనాల కోసం ఒకే బ్యాంకులో ఒకటికి మించి సేవింగ్స్ ఖాతాలు ఓపెన్ చేస్తుంటారు. చాలా బ్యాంకులు ఇందుకు అవకాశం కల్పిస్తుంటాయి. అయితే, మీరు ఖాతా ఓపెన్ చేయాలనుకుంటున్న బ్యాంకులో ఇందుకు అవకాశం ఉందో లేదో, ఆ బ్యాంకు పాలసీలు ఏంటో ముందే తెలుసుకోవడం మంచిది. ఆర్థిక అవసరాలు, లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు ఇలా ఒకే బ్యాంకులో ఒకటికి మించి పొదుపు ఖాతాలు ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయం చాలా మందికి తెలియదు. దీంతో వేరు వేరు బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేస్తుంటారు.

**ఎక్కువ సేవింగ్స్ ఖాతాల వల్ల ప్రయోజనాలు..**

రోజు వారీ ఖర్చులు, పిల్లల చదువులకు, వ్యాపార లావాదేవీల కోసం డబ్బులను వేరు వేరు ఖాతాల్లో వేసుకోవచ్చు. దీంతో ఒక స్పష్టత ఉంటుంది. ఎక్కువ ఖాతాలు ఉండడం వల్ల వేరు వేరుగా వడ్డీ వస్తుంటుంది. అలాగే ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సైతం ఉపయోగించుకోవచ్చు. ఒక ఖాతాలో సమస్య వస్తే రెండో ఖాతాను ఉపయోగించుకుని పని పూర్తి చేయవచ్చు.

**ఎక్కువ ఖాతాలు ఉంటే నష్టాలు ఇవే..**

సాధారణంగా రెండు, మూడు ఖాతాలను నిర్వహించడం కష్టమనే చెప్పాలి. బ్యాలెన్స్, ట్రాన్సాక్షన్లు, స్టేట్మెంట్లు ట్రాక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే బ్యాంకులు ఫైన్ వేస్తుంటాయి. సరిగా చూసుకోకపోతే జరిమానాలు కట్టాల్సి వస్తుంది.

# ట్రాక్ ఎక్కిన వైఎస్ షర్మిల?



అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై ప్రదేశ కాంగ్రెస్ అధినేత్రి వైఎస్ షర్మిల మరోసారి నిప్పులు చెరిగారు.చంద్రబాబు తాజాగా విడుదల చేసిన విజన్ 2047పై షర్మిల విమర్శ నాస్త్రాలు ఎక్కుపెట్టారు. విజన్ డాక్యుమెంట్ పేరుతో మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. రాష్ట్రం దశ- దిశ మారాలంటే కావాల్సింది విజన్లు కాదని, విభజన హామీలని హితవు పలికారు షర్మిల.రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలంటే నెరవేరాల్సింది కేంద్రం ఇచ్చిన హామీలనని పేర్కొన్నారు. దశాబ్దకాలంగా విభజన హామీలను గాలికి వదిలేశారని, పూర్తిగా అటకెక్కించారంటూ ధ్వజమెత్తారు. విభజన సమయంలో యూపీఏ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చిందని షర్మిల గుర్తు చేశారు.కొత్త రాజధానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం ఇవ్వాలని కూడా నాటి యూపీఏ సూచించిందని పేర్కొన్నారు. బుందేల్ ఖండ్ తరహాలో వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటన చేసిందని, మౌలిక సదుపాయాల కల్పన, పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో పొందపరిచిందని చెప్పారు.కడప స్టీల్, దుగ్గరాజు పట్నం పోర్టులను నిర్మిస్తామంటూ యూపీఏ ప్రభుత్వం విభజన చట్టంలో హామీ ఇచ్చిందని షర్మిల చెప్పారు. అలాగే రైల్వే జోన్, పెట్రోలియం యూనివర్సిటీ, విశాఖ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విజయవాడ, విశాఖలో మెట్రో రైల్, హైదరాబాద్ నుంచి విజయవాడకు ర్యాపిడ్ రైల్.. ఇలా ఎన్నో హామీలు నేటికీ కలగానే మిగిలాయని, ఒక్క హామీకి కూడా దిక్కులేకుండా పోయిందని మండిపడ్డారు.పదేళ్లలో ప్రత్యేక హోదా వచ్చి ఉంటే పన్నుల్లో రాయితీలు ఉండేవని షర్మిల చెప్పారు. ఫలితంగా వేల సంఖ్యలో కొత్త పరిశ్రమలు వచ్చేవని, లక్షల్లో ఉపాధి అవకాశాలు లభించేవని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయి ఉంటే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేదని పేర్కొన్నారు. విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ నిర్మాణం జరిగితే ప్రధాన నగరాలుగా అభివృద్ధి చెందేవని షర్మిల చెప్పుకొచ్చారు.విభజన చట్ట హామీలు బుట్టదాఖలు చేయడంలో ప్రధాన ముద్దాయి ప్రధాని నరేంద్ర మోదీ, రెండో ముద్దాయి చంద్రబాబు, మూడో ముద్దాయి జగనేనని ధ్వజమెత్తారు. ముగ్గురు కలిసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని, హోదా అయిదేళ్లు కాదు పదేళ్లు ఇస్తామని మోదీ నమ్మబలికితే.. హోదా ఏమైనా సంజీవనా అంటూ చంద్రబాబు జనం చెవుల్లో పూలు పెట్టారని ఎద్దేవా చేశారు.25 మంది ఎంపీలు ఇస్తే హోదా ఎందుకు ఇవ్వరో చూస్తాంటూ శపథం చేసిన జగన్ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఎప్పటికైనా రాష్ట్రాభివృద్ధికి సంజీవని వంటిది ప్రత్యేక హోదా మాత్రమేనని తేల్చి చెప్పారు. ప్రస్తుతం మోదీ జుట్టు చంద్రబాబు చేతుల్లో ఉందని, విభజన హామీలపై ప్రధానిని నిలదీయాలని, కేంద్రం గల్లా పట్టి రాష్ట్ర హక్కులను సాధించాలని డిమాండ్ చేశారు.

# ఏపీలో ఆ ఎన్నికల్ని బహిష్కరిస్తున్నాం.. వైఎస్ జగన్ కీలక ప్రకటన

అమరావతి : ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్ ప్రకటించారు. నో డ్యూ సర్టిఫికెట్లు గ్రామస్థాయిలో ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసులతో కలిసి అప్రజాస్వామికంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కూటమి పాలనకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచిన తమ పార్టీ నేతలను హౌస్ అరెస్ట్ చేయడాన్ని జగన్ ఖండించారు.రాష్ట్రంలో కూటమి నేతలు అడుగడుగునా అధికార దర్పం ప్రదర్శించారన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. సాగు నీటి సంఘాల ఎన్నికల కోసం టీడీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు, పోలీసులపై ఉన్నా వారు అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నియంతృత్వ పోకడలు సరికాదన్నారు. అందుకే తాము ఈ ఎన్నికల్ని బహిష్కరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో నీటి సంఘాల ఎన్నికల్లో పోలీసులతో కలిసి చంద్రబాబు గారు చేస్తున్నవి దుర్మార్గాలు కావా? నో డ్యూ సర్టిఫికెట్లు వీఆర్వోలు గ్రామ సచివాలయాల్లోనే ఇవ్వాల్సి ఉండగా, ఇవ్వనీయకుండా ఎందుకు అడ్డుపడుతున్నా రు? తహశీల్దార్ కార్యాలయాలకు రమ్మని చెప్పి, అక్కడ పోలీసుల సమక్షంలోనే టీడీపీ వారిచేత దాడులు చేయించడం న్యాయమేనా? నో డ్యూ సర్టిఫికెట్లు గ్రామస్థాయిలో ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేయడం నేరం కాదా? ఈ దారుణాలను ప్రపంచానికి చూపిస్తున్న జర్నలిస్టులపైనా దాడులు చేయడం మీ అరాచకపాలనకు నిదర్శనం కాదా? ఎంపీ అవినా ష్‌రెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు? అలాంటప్పుడు నీటిసంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ఎందుకు? మీకు నచ్చినవారిని నామినేట్ చేసుకుంటే సరిపోతుందిగా? ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు నిర్వహించామని ఓవైపు డప్పాలు కొట్టుకుంటూ మరోవైపు పోలీసులను దన్నుగా పెట్టుకుని దాడులు చేస్తున్నది నిజం కాదా? అందుకే అప్రజాస్వా మికంగా జరుగుతున్న ఈ నీటి సంఘాల ఎన్నికలను ఖండిస్తూ, బహిష్కరించాలని వైయస్సార్‌సీపీ నిర్ణయం తీసుకుంది. రైతుల తరఫున ఎప్పుడూ వారికి అండగా ఉంటూ వైయస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుంది' అంటూ ట్వీట్ చేశారు.అలాగే మరికొన్ని అంశాలను ట్వీట్‌లో జగన్ ప్రస్తావించారు. 'దగాపాలనపై రైతన్నల తొలిపోరాటం విజయ వంతం అయ్యింది. చంద్రబాబు గారు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతన్నలు ఇవాళ రోడ్డెక్కారు. రైతులకు




తోడుగా నిలిచిన వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అందరికీ అభినందనలు. ఆరునెలల కాలంలోనే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు ఇవ్వాళ్టి కార్యక్రమం అద్దంపట్టింది. దీన్ని అడ్డుకోవడానికి చంద్రబాబు గారు పోలీసులను ఉపయోగిం చుకుని పార్టీ నాయకు లపైన, రైతులపైన హౌస్ అరెస్టులకు, బెదిరింపులకు దిగినా ఎక్కడా వెనకడుగు వేయకుండా, వారు తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయం' అన్నారు.

# జమిలీ ఎన్నికలు జరిగేది ఎప్పుడో చెప్పిన చంద్రబాబు.. ఒక్కమాటలో చెప్పేశారుగా!



అమరావతి :జమిలీ ఎన్నికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాతో చిట్‌చాట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలీ అమల్లోకి వచ్చినా.. ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని స్పష్టం చేశారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామన్నారు. జమిలీపై అవగాహన లేని వైఎస్సార్‌సీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని మండిపడ్డారు. ఆ పార్టీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయాయని.. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నా రన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జమిలీ ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలీ అమల్లోకి వచ్చినా ఎన్నికలు మాత్రం 2029లో జరుగుతాయన్నారు. చంద్రబాబు అమరావతిలో చిట్‌చాట్‌గా మాట్లాడారు.. జమిలీ ఎన్నికలపై తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామని.. జమిలీపై అవగాహన లేక వైఎస్సార్‌సీపీ ఏదిపడితే అది మాట్లాడుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని.. ఆ పార్టీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారన్నారు.ఆ పార్టీ చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047ను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. విజన్ 2020 సాకారమైన తీరును నేటి యువత తెలుసుకోవాలన్నారు. 1996 నాటి పరిస్థితుల్ని 2020 నాటి పరిస్థితుల్ని బేరీజు వేసుకోవాలని సూచించారు.. 2047లో కూడా ఇదే పునావృతం అవుతుందన్నారు. రేపటి తరం భవిష్యత్ కోసం స్వర్ణాంధ్ర విజన్-2047ను తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు విజయవాడలో ఏర్పాటు చేసిన సభలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర సాధనకు పది సూత్రాలు ప్రకటించారు. పేదరికం లేని సమాజం, ఉపాధి ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, సాగులో అధునాతన సాంకేతికత, ప్రపంచ స్థాయి అత్యుత్తమ లాజిస్టిక్స్, వ్యయ నియంత్రణ ఇంధన వనరుల వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, అన్ని రంగాల్లో విస్తృత సాంకేతికత (డీప్‌టెక్) అంటూ పది సూత్రాలు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా నిలుస్తుందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. స్వర్ణాంధ్ర- 2047 సాకారంతో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారతాయని.. పాతికేళ్ల ముందు సైబరాబాద్ ప్రాంతంలో అందరికీ రాళ్లు, గుట్టలు కన్పిస్తే.. తాను సింగపూర్, దుబాయ్, న్యూయా ర్క్ లాంటి మహానగరాల్ని చూశానన్నారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చేదే విజన్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానిం చారు. రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే లక్ష్యంమని.. అందుకే స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్ తెచ్చి దేశానికి, రాష్ట్రానికి అంకితం చేస్తున్నామన్నారు. ఈ విజన్ డాక్యుమె ంట్ రూపకల్పనలో భాగంగా 17 లక్షల మంది ఆన్‌లైన్‌లో సలహాలు, సూచనలు తెలియ జేశారని.. 1.18 కోట్ల కుటుంబాల నుంచి అభిప్రా యాలను తీసుకున్నట్లు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ తరఫున ప్రధాని మోదీ, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తాము కలిసి పోటీ చేశావ న్నారు.. ఎన్నికల్లో ప్రజలు అపూర్వ మద్దతు పలికార న్నారు. 2024 ఎన్నికల్లో ఓటు చీలడానికి వీల్లేదని.. కలిసి పనిచేస్తామని పవన్ ముందుకు నడిపించారని ప్రశంసించారు. 2014, 2024 ఎన్నికల్లో ఆయన తనకేం వస్తుందని కాకుండా.. రాష్ట్రానికి జరిగే మేలును ఆలోచించి గొప్ప నిర్ణయాలు తీసుకుని సహకరి ఓంచారన్నారు.. అలాంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషమన్నారు. విజన్ డాక్యుమె ంట్‌పై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని చంద్రబాబు సూచించారు.

# Bangladesh's secular fabric under siege

The suppression of dissent, coupled with the growing boldness of extremist ideologies, risks steering the nation towards a fundamentalist Islamist stateIt is increasingly clear that fundamentalist Islamist organisations, which are pathologically hostile to India as well as to all secular and democratic persons and organisations in Bangladesh, are increasingly calling the shots in that country under the rule of its interim government. An indication of this is the relentless persecution of Shahriar Kabir, an internationally acclaimed author, journalist, champion of human rights, democracy and secularism, and a tireless campaigner to bring to justice the perpetrators of war crimes during Bangladesh's liberation war in 1971. He continues to languish in Kashimpur jail under terrible conditions. Despite being designated as a prisoner of conscience by Amnesty International, a magistrate's order giving him Division One status, which would give him a separate room and other facilities remains to be carried out. This is because the deputy commissioner of Ghazipur district, where Kashimpur prison, where he is lodged, is located, has not signed the order, which will be effective only after his signature is affixed to it. Nor, according to reports, does he seem inclined to sign it soon.As a result, Kabir, who is 74-years-old has to live among common prisoners and sleep on the floor during a cold winter as his health continues to deteriorate. Earlier, during a remand hearing at Dhaka's Chief Metropolitan Magistrate's Court on 20 October, Kabir had complained that he was not receiving adequate medical treatment in jail. On November 2, he was taken to Shaheed Tajuddin Ahmed Medical College Hospital for a check-up. According to its deputy-director, he suffered from various old age-related ailments but these were not critical.Kabir has high blood pressure and diabetes and a large accumulation of stones in his kidney. Blood is coming out with his stool. Given the role of the deputy commissioner, who presumably has nothing personal against him, it is difficult not to feel that the it is the interim government, led by Nobel laureate Chief Advisor Muhammad Yunus, that wants to deny him Division One status. That it continues to do so despite considerable international demand for his release is clearly the result of pressure from organisations like the Hefazat-e-Islam (Hefazat) and Bangladesh Jamaat-e-Islami (Jamaat).Hefazat's hand in Kabir's persecution is clear from the fact that one of the several charges on which he has been jailed was filed with Bangladesh's International Crimes Tribunal on August 20, 2024, by Mufti Harun Izhar Chowdhury, Hefazat's joint secretary. It showed him, along with Sheikh Hasina, as one of the 23 accused, charged with crimes against humanity and mass killing in connection with the violent clashes between Hefazat's supporters and members of security forces and Awami League activists during it rally in Dhaka, on May 5, 2013, to press its 13-point charter of demands. The latter included demand for a stricter dress code as ordained by Islam, a ban on statues, candlelight vigils and public mixing of men and women, besides the scrapping of the Awami League government's women's development policy. Also, it demanded the designation of Ahmadiyas as "non-Muslims."The charter underlined the fundamentalist ideology of Hefazat which was formed in 2010 to oppose the Awami League government's women's development policy promising women equal rights to property. Comprising mainly of Sunni clerics heading a network of 19,199 Quami madrassas and its students in Bangladesh, it has considerable power to mobilise in the streets. Its intensely anti-India orientation was reflected in its violent protests against Prime Minister Narendra Modi's visit to Dhaka on the occasion of the 50th anniversary of Bangladesh's independence on March 26, 2021. Thirteen 13 persons were killed and scores injured in clashes between its supporters and members of the security forces and Awami League's supporters.While the Hefazat is not calling all the shots in the interim government, it certainly has a wide measure of influence and has its way wherever it wants, however small or big the event or the demand is. The "Mahati Sadhusanga and Lalon Mela"(great gathering of sadhus and Lalon fair) hosted by Muktidham Ashram and Lalon Academy in Madya Narsingpur, Kashipur Union Parishad in Narayanganj, was scheduled to begin on November 22, 2024. There was to be singing, dancing, festivities and food. Baul singers and devotee from all over Bangladesh were coming over for the occasion. The district administration, however, ordered its cancellation. A report in The Daily Star (November 23, 2024) quoted Fakir Shah Jalal, founder of the ashram and academy, said, "All arrangements had been made, but the administration did not permit the event, citing warning from some members of the "Muslim" community. Even when we requested to hold the event indoors, without loudspeakers, it was denied."A spiritual leader, philosopher, mystic poet and social reformer, Lalon articulated a weltanschauung, which encompassed the essence of the Bhakti cult and Sufism, rejected all distinctions of caste, class and creed, opposed theological conflicts and racism. It is not surprising that such a person would be anathema to fundamentalist Islamists. The report in The Daily Star, cited above, had stated that Hefazat-e-Islam leader Maulana Abdul Auwal had warned the administration in a speech to stop the event or face intervention by protestors.Other Islamist organisations are also flexing their muscles. Speaking at a grand convention of the District Qaumi Madrasa Council in Dhaka on November 25, Mamunul Haque, the secretary general of Bangladesh Khelafat Majlis, described the August 5 revolution as a significant step toward an Islamic revolution in Bangladesh, adding that the country was destined to undergo an Islamist transformation.Not surprisingly, Ahmadiyas and Sufis have come under attack. Several of the former's mosques were attacked on August 6. A violent mob destroyed Baba Pagla Ali's Sufi shrine at Sherpur district on August 29; another such mob vandalised and looted Ismail Pagla's shrine in Sirajganj district on September 3.Meanwhile two Islamist terrorist outfits—Ansar al-Islam (erstwhile Ansarullah Bangla Team) and Hijb-ut Tahrir (Tahrir) are increasingly active. Despite the ban on Tahrir, its supporters organised, on August 9, a rally in Dhaka city and demanded the establishment of an Islamic Caliphate in Bangladesh. Also, the statues of two police officers who died fighting the terrorists at the Holey Artisan Bakery in July 2016, have been destroyed and a Hijb-ut Tahrir poster has been found at the site. Despite the arrest of its media coordinator in Dhaka in early October, its activities continue, albeit clandestinely, in many parts of Bangladesh.This is because the interim government is pursuing a much softer line against both Ansar al-Islam and Tahrir than Sheikh Hasina's government. An example is the release of the 'chief' of Ansar al-Islam on bail on August 26. As a consequence, while the Hefazat and Jamaat are riding high and terrorist bodies are quietly active, champions of secularism like Shahriar Kabir are imprisoned and organisations opposing communalism are apprehensive and defensive. In a situation like this, one can hardly rule out Bangladesh slowly sliding towards becoming a fundamentalist Islamist country and even an exporter of terrorism.

# Unraveling the delicate threads of human interaction

Communication is the lifeblood of human connection, yet it remains one of the most intricate and fragile aspects of our existenceConversation is a delicate business. It is made even more fragile by being central to all human interaction. The more knowledgeable individuals feel that communication is only partially through words. It can also be through eyes, through touch, through gestures, and even through silence. The list can go on. This makes communication not only complicated but also a sensitive matter. Communication can be with oneself. It can be between two persons, or in groups. It can be a short distance or a long distance. The possibilities are immense. The pitch of the voice could matter. The eye's movement can be an intervening variable, and sometimes the more well-versed practice cross-communication. It means giving one message through one medium and another through another. In other words, it can be one message through words and another message through the eyes. If technology intervenes, it becomes even more complex. The technological interventions can be through a medium such as a handset, a telephone, or, in some parts, a piece of paper. In the past, pigeons have been known to serve a useful purpose. The permutations and combinations are immense, and each has a value, just as each medium has a context.Like in the case of many essentials in life, there is no primer available and there is no one author who has covered comprehensively



all aspects of communication. Hence, much of this is on learning by practice.Much of this is also learning by grief because in the absence of a proper 'Guru' one can only learn by trial and error.Many relationships get under strain or break because one meaning is intended, but another meaning gets conveyed. This can sometimes be incomplete or even distorted. Put simply, coding and decoding a message is a complex process and has to do with many variables, most of which may not be under the control of the parties involved. Hence, it could become like fiddling with wires in the dark. The solutions are not difficult if they are systematically put into operation. In early childhood, when a person is being taught words, it would be helpful if the person is also helped to choose the better word to communicate his ideas. Proper pronunciation should also be taught. If the circumstances permit bye linguicism or multi-linguicism can be practiced. This would help adjustment to different levels of people; people of different ages and from different contexts. The solutions are known just as much as the problems are known. But there is little systematic attempt to put it in a frame and help better communication. It is obvious that communication can be between two people of equal age, between somebody who is older and somebody younger, people of the same gender, people of the opposite gender, people with prior antecedents of relationships, and people with no prior antecedents of relationships. The contexts are huge and almost impossible to exhaustively list. This is not to say that the problem is not solvable or cannot be handled. The usual response when there is a lack of clarity on where to begin, one should begin just somewhere and hope that it runs on satisfactorily. If it is not entirely satisfactory, it can be corrected as one goes along. Being inundated by problems and not beginning at all cannot be the answer. Sometimes a simple problem can be so elusive that it becomes difficult to structure it for a solution. Effective communication is one such problem.Any discussion touching on communication will be incomplete without the realisation, as already noted, that communication is not always with words. There is an oft-repeated quote to the effect of 'if you cannot understand my silence, you will not understand my words'. Interestingly, silence also communicates, and there are different types of silence. Often, body language takes over, but that is another matter. Unfortunately, communication through silence also needs deep insights and research,Communication can be between people where one of the limbs that is centrally used in communication, loses its function or becomes unusable. For example, if someone has a problem with listening through one ear, the best course of action would be to help the person concerned restore their hearing through the other ear.However, this may not always work. So options and support systems have to be generated. Like in many things, psychological factors become very heavily involved, and unfortunately, those who are not capable of deep thought fumble more. There is a case for serious research on all aspects of the communication enumerated above and more research on communication per se, in a scholastic mode, would help.Till then, one can only hope that the general conversation on communication will alleviate the confusion that sometimes arises on communication points. One also hopes that research will help good communication all around.

# Kejriwal to Contest from New Delhi Seat, Labels It 'Common Man vs CM Sons' Battle

In the upcoming Delhi Assembly Elections set for February 2025, former Chief Minister and Aam Aadmi Party (AAP) leader Arvind Kejriwal has put to rest any rumors about changing his constituency. He has affirmed his decision to run from the New Delhi seat. This announcement came during his appearance at the 'Agenda Aaj Tak' event in Delhi, where Kejriwal framed the electoral battle in his constituency as a showdown between "CM sons and the common man." The AAP is aiming for its fourth consecutive victory in these elections, asserting that the campaign will be spearheaded under Kejriwal's leadership. He confidently stated, "This election is being fought in the name of Kejriwal, and I will become the Chief Minister of Delhi," emphasizing the temporary position of current Chief Minister Atishi, who filled in during his absence due to legal issues related to the excise policy case.Kejriwal's declaration also included confirmation that Atishi would continue to represent the Kalkaji constituency, dismissing any speculation about her moving to another seat. "There will be no change. I will contest from New Delhi seat and Chief Minister Atishi from Kalkaji," he clarified, underscoring the stability in the party's candidate lineup for the key seats. The AAP's strategy seems to revolve around leveraging the personal brands of



its high-profile leaders to secure a strong mandate in the forthcoming elections.In a strategic shift, the party has relocated former Deputy Chief Minister Manish Sisodia from the Patparganj to the Jangpura seat. Moreover, newcomer Awadh Ojha has been selected to contest from Patparganj, indicating a reshuffle designed to optimize the AAP's electoral prospects. Sisodia took to X to express his gratitude towards the AAP leadership for entrusting him with the Jangpura candidacy, reflecting on his journey from an educator to a politician committed to Delhi's educational reform.The electoral landscape of the New Delhi constituency is shaping up to be a high-profile contest, with the Congress nominating Sandeep Dikshit, son of three-time Delhi CM Sheila Dikshit, and the BJP expected to field Parvesh Verma, son of former CM Sahib Singh Verma, against Kejriwal. This sets the stage for a significant political showdown, highlighting the contrast between political legacies and Kejriwal's "common man" persona.Looking ahead, Delhi is poised for its assembly elections with all 70 constituencies going to polls by February 2025. The last election in February 2020 saw the AAP securing the state government, marking Kejriwal's third term as the Chief Minister. The tenure of the current 7th Delhi Assembly will conclude on 15 February 2025, setting the timeline for this pivotal electoral event.

## Maharashtra Set for Cabinet Expansion On December 15, Oath-Taking To Be Held In Nagpur



The Maharashtra government, led by the Bharatiya Janata Party (BJP), is gearing up for a significant cabinet expansion, scheduled for December 15 in Nagpur. This development is in anticipation of the winter session of the state legislature, which commences on December 16. The expansion is set to include the induction of up to 30 ministers, marking a pivotal moment in the state's political landscape.In a grand ceremony held in Mumbai on December 5, Devendra Fadnavis was sworn in as the Chief Minister. He was accompanied by Shiv Sena's Eknath Shinde and NCP's Ajit Pawar, who assumed the roles of Deputy Chief Ministers. This event underscored the formation of a coalition government in the state, reflecting a collaborative approach among the leading political factions.The process leading up to the cabinet expansion has been characterized by intensive discussions and strategic planning. Chandras hekhar Bawankule, the BJP state president, alongside Deputy CMs Shinde and Pawar, engaged in crucial meetings to finalize the cabinet lineup. These discussions took place at Pawar's Deogiri bungalow in South Mumbai, signifying the meticulous efforts behind the formation of the government's new face.The narrative surrounding the formation of the Maharashtra government has been filled with unexpected turns, including Eknath Shinde's initial decision to decline a governmental role, preferring instead to concentrate on strengthening the party's organizational structure. Never theless, Shi nde was eventually convinced to embr ace the position of Deputy Chief Mini ster, highlighting the dynamic nature of polit ical allia nces and leadership roles within the state.

# PM Modi To Respond To Opposition Today On Constitution Debate

On Friday, Defence Minister Rajnath Singh and Wayanad MP Priyanka Gandhi Vadra delivered impassioned speeches during the debate.Defence Minister Rajnath Singh initiated the discussion by underscoring the Constitution's historical significance and its role in shaping India's governance and global standing. He reflected on its origins, which arose from extensive deliberations, and stressed how the Constitution embodies India's civilisational values. Singh also addressed recent efforts to politicise its legacy.In a direct critique of the Congress, Singh condemned attempts to attribute the creation of India's Constitution to a specific political party, asserting that such efforts overlook the contributions of numerous individuals and the Constitution's deep-rooted connection to India's culture and civilisation."There has always been an attempt by a particular party to hijack the work of Constitution making... Today I want to make it clear, that our Constitution is not the gift of a single party. The Constitution of India was made by the people of India, in accordance with the values of India... Our government under the leadership of Prime Minister Narendra Modi is working with the spirit of Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas and Sabka Prayas, our government is working in accordance with the Dharma written in the Constitution of India. Our Const itution is progressive, inclusive, transformative... This is our country where a person born in a poor family can also become the Prime Minister of the country and he can also become the President of the country," Rajnath Singh said.



**Priyanka Gandhi's maiden speech in Parliament**


In her maiden address in the Lok Sabha, Congress leader Priyanka Gandhi launched an attack on the ruling government, accusing it of attempting to dismantle the 'kavach' (shield) over the past decade."In the struggle of crores of Indians, in their strength to battle the toughest situations, and in their hope of justice from the country, the flame of our Constitution is burning. Our Constitution is 'suraksha kavach' (safety armour). Such a 'suraksha kavach' that keeps the citizens safe - it is a 'kavach' of justice, of unity, of Right to Express. It is sad that in 10 years, colleagues of the ruling side who make big claims have made all attempts to break down this 'kavach'. The Const itution promises social, economic and political justice. These promises are a safety armour and work to break this has begun. Through lateral entry and privatisation, this government is trying to weaken reservation," Priyanka Gan dhi said.The first session of the winter Parliament began on November 25, with both Houses adjourning early due to disruptions. The session is scheduled to continue until December 20.

# Ambedkar's Writings Misinterpreted After His Death: Kiren Rijiju In Parliament

The Indian Constitution is not only the longest but also the most beautiful in the world, Union Parliamentary Affairs Minister Kiren Rijiju said on Saturday during the discussion on the 75th anniversary of the adoption of the Constitution of India.Rijiju said, "I come from such a region where I have seen airplane first and cars later because it was only after I became an MP that the roads for cars were built. When Prime Minister Modi gave me the opportunity to sit in the place where Babasaheb Bhimrao Ambedkar had sat.When I became the law minister of this country. Before assuming the post of Law Minister, I first tried to understand what Baba Saheb Ambedkar wanted and what all things and thoughts were in his mind that he could not do. Our Constitution is not only the largest Constitution in the world but also the most beautiful in the world."The former Law Minister stated that the ideas and writings by Dr BR Ambedkar has been misinterpreted after his death, pointing out that Baba Saheb had renounced Hinduism, but he was never hostile towards it."BR Ambedkar never spoke anything against any religion. There were certain practices like untouchability in Hindu society. He fought against these practices. He took Diksha and after a few months he passed away he couldn't share his thoughts after being initiated into the Buddhist religion.Baba Sahab's thoughts and writings were misinterpreted later on after his demise and it was said that Baba Sahab renounced the Hindu religion so we have to fight against it, This is not the case this is not what he thought. Baba Sahab said I am going to opt for a religion which doesn't harbour the hierarchy of caste, but he was never antagonistic against the Hindu religion," he added.The Lok Sabha is witnessing a two-day debate on the Constitution to commemorate the beginning of the 75th year of its adoption.Defence Minister Singh and Wayanad MP Priyanka Gandhi Vadra delivered fiery speeches in the House on Friday.









# ఎవరు బాసు నువ్వు.. సెంచరీ చేసేందుకు ఏకంగా 10 ఏళ్లు.. కటిచేస్తే..



10 సంవత్సరాలు. క్రికెటర్లకు ఇది చాలా లాంగ్ లైఫ్. చాలా మంది ఆటగాళ్ల కెరీర్ అంత కాలం సాగడం కష్టమే. అయితే, మనం చెబుతున్న ఆటగాడు సెంచరీ సాధించేందుకు 10 ఏళ్లు వేచి ఉండాల్సి వచ్చింది. పాకిస్థాన్‌తో జరిగిన రెండో టీ20లో అద్భుత సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా క్రీడాకారిణి రీజా హెండ్రిక్స్ గురించి మనం మాట్లాడుకుంటున్నాం. 35 ఏళ్ల రీజా హెండ్రిక్స్ టీ20 కెరీర్ 2014లో ప్రారంభమైంది. కానీ, అతను ఈ ఫార్మాట్‌లో 10 సంవత్సరాల తర్వాత అంటే, 2024 సంవత్సరంలో తన ఏకైక సెంచరీని సాధించాడు.

**పదేళ్ల తర్వాత తొలి సెంచరీ..**

సెంచూరియన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన రెండో టీ20లో రీజా హెండ్రిక్స్ 63 బంతుల్లో 10 సిక్సర్లు, 7 ఫోర్లతో 117 పరుగులు చేసింది. అతని స్ట్రైక్ రేట్ 185 పైన ఉంది. ఇంతకు ముందు హెండ్రిక్స్ టీ20లో 17 హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. అతని మొదటి %ట20×% సెంచరీ స్క్రిప్ట్ రాయడానికి అతనికి 10 సంవత్సరాలు పట్టింది.

**28 నెలల తర్వాత దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌ను కైవసం..**

రీజా హెండ్రిక్స్ ఈ సెంచరీ ప్రభావం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం? హెండ్రిక్స్ సెంచరీకితో సెంచూరియన్‌లో జరిగిన సిరీస్‌లోని రెండవ %ట%20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా పాకిస్తాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలిచి టీ20 సిరీస్‌ని కైవసం చేసుకున్నాడు. మూడు టీ20ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 2-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. తొలి టీ20 మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. 28 నెలల తర్వాత దక్షిణాఫ్రికాకు ఇది రెండో టీ20 సిరీస్ విజయం. చివరిసారిగా ఆగస్టు 2022లో టీ20 సిరీస్‌ను గెలుచుకుంది.

**పాకిస్థాన్‌కు 207 పరుగుల టార్గెట్..**

ఇక రెండో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 206 పరుగులు చేసింది. పాకిస్థాన్ తరపున శ్యామ్ అయూబ్ 98 పరుగులతో అత్యధిక ఇన్నింగ్స్ ఆడాడు. అతని తర్వాత, బాబర్ అజామ్ 31 పరుగులు చేసి జట్టులో రెండవ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రీజా హెండ్రిక్స్ సెంచరీతో దక్షిణాఫ్రికా 207 పరుగుల లక్ష్యాన్ని పాకిస్థాన్ 3 బంతుల్లోనే సాధించింది. దక్షిణాఫ్రికా 19.3 ఓవర్లలో 3 వికెట్లకు 210 పరుగులు చేసింది.

# ఛాంపియన్స్ ట్రోఫీ సస్పెన్స్‌కు తెర.. హైబ్రిడ్ మోడల్‌లోనే మ్యాచులు.. షెడ్యూల్ ఇదే

ఛాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు తలెత్తిన గందరగోళానికి ఐసీసీ శుక్రవారం (డిసెంబర్ 13) తెర దించింది. ఈ మెగా క్రికెట్ టోర్నీ నిర్వహణకు సంబంధించి ఐసీసీ, పీసీబీ మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం 2026లో భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్ ఆడేందుకు పాక్ జట్టు భారత్‌కు రావడం లేదు. అంటే టీమ్ ఇండియా మ్యాచ్‌లు వేరే చోట నిర్వహించడం వల్ల పాకిస్థాన్ మ్యాచ్‌లు కూడా వేరే చోట నిర్వహించాల్సి వస్తుంది. నివేదికల ప్రకారం, ఐసిసి సమావేశంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించింది. దీని ప్రకారం టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ కూడా దుబాయ్ లోనే జరగనుంది. అంటే భారత్-పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ జరిగితే ఆతిథ్య దేశం దుబాయ్ వెళ్లాల్సి ఉంటుంది. హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించాలని ఐసీసీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు షరతు విధించింది. ఆ క్లాజుకు ఐసీసీ కూడా అంగీకరించినట్లు సమాచారం. ఆ నిబంధన ప్రకారం 2026లో భారత్, శ్రీలంక వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న టీ20 ప్రపంచకప్‌ను శ్రీలంకలోని కొలంబో వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, పాకిస్థాన్‌లో భారత జట్టు మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాన్ని కోల్పోయినందుకు పీసీబీకి ఎలాంటి పరిహారం ఇవ్వడానికి ఐసీసీ నిరాకరించింది. అయితే,

2027 తర్వాత ఐసీసీ మహిళల ట్రోఫీని నిర్వహించేందుకు ఐసీసీ అంగీకరించినట్లు సమాచారం.నిజానికి ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం భారత్-పాక్ మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్. ఒకవైపు టీమ్ ఇండియాను పాక్ పంపేందుకు భారత ప్రభుత్వం అంగీకరించకపోగా.. మరోవైపు పీసీబీ కూడా హైబ్రిడ్ మోడల్ కు మేం సిద్ధంగా లేమని పట్టుదలగా ఉది. అయితే ఇప్పుడు టోర్నీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించేందుకు పీసీబీ అంగీకరించినందున ఈ టోర్నీ షెడ్యూల్ కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెలాఖరులో టోర్నీ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటాయి మరియు ఆ 8 జట్లను 4 జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది.

# మూవీ రివ్యూ : మిస్ యు

**నటీనటులు: సిద్దార్థ్-ఆషికా రంగనాథ్-కరుణాకరన్-శరత్ లోహితశ్వ-జయప్రకాష్ తదితరులు**
**సంగీతం: జిబ్రాన్**
**ఛాయాగ్రహణం: వెంకటేష్**
**నిర్మాత: శామ్యూల్ మాథ్యూ**
**స్క్రీన్ ప్లే: రాజశేఖర్-అశోక్**
**కథ-దర్శకత్వం: రాజశేఖర్**




**ఒకప్పుడు తెలుగులో బ్లాక్ బస్టర్లు అందుకున్న తమిళ నటుడు సిద్దార్థ్.. ఆ తర్వాత వరుస ఫ్లాపులతో ఇక్కడి నుంచి అదృశ్యమయ్యాడు. కొన్నేళ్ల నుంచి అతను తమిళ అనువాదాలతో తెలుగు ప్రేక్షకులను పలకరిస్తున్నాడు. కానీ సరైన ఫలితం దక్కడం లేదు. తనకు గతంలో బాగా కలిసొచ్చిన లవ్ స్టోరీ జానర్లో అతను నటించిన చిత్రం.. మిస్ యు. 'నా సామి రంగ'తో మంచి పేరు సంపాదించిన ఆషికా రంగనాథ్ ఇందులో తనకు జోడీగా నటించింది. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మిస్ యు' ఏమేర మెప్పించిందో చూద్దాం పదండి.**

**కథ:**వాసు (సిద్దార్థ్) ఒక ప్రమాదంలో మెదడుకు దెబ్బ తగిలి తన గతంలో జరిగిన చాలా విషయాలను మరిచిపోతాడు. అతణ్ని తల్లిదండ్రులు జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తుంటారు. ఇలాంటి స్థితిలో అనుకోకుండా ఓ మిత్రుడి పరిచయంతో తనతో పాటుగా బెంగళూరుకు వెళ్తాడు వాసు. అక్కడ ఆ ఫ్రెండు అపార్ట్మెంట్లో ఉంటూ తన రెస్టారెంట్లోనే పని చేస్తున్న వాసుకు మంజు (ఆషికా రంగనాథ్)ను చూసి తొలి చూపులోనే ప్రేమిస్తాడు. తనను ఇంప్రెస్ చేయడానికి ప్రయత్నించినా పట్టించుకోదు. కానీ ఒక రోజు ధైర్యం చేసి తన ప్రేమను ఆమెకు చెప్పేస్తాడు. కానీ ఆమె అతడి ప్రేమను అంగీకరించదు. తన తల్లితో పాటు స్నేహితులకు ఆ అమ్మాయి గురించి చెప్పి ఎలాగైనా పెళ్లికి ఒప్పించాలనుకుంటాడు వాసు. కానీ ఆ అమ్మాయి ఫొటో చూసి వాళ్లంతా షాకవుతారు. అప్పటికే వాసు జీవితంలో ఆమె ఉందని.. తనకున్న మెమొరీ లాస్ సమస్యతో ఆమె గురించి మరిచిపోయాడని తెలుస్తుంది. ఇంతకీ మంజుతో వాసుకున్న సంబంధమేంటి.. వీళ్లిద్దరి మధ్య ఏం జరిగింది.. ఆమె గురించి వాసుకు మళ్లీ ఏమైనా గుర్తొచ్చిందా.. చివరికి వీళ్లిద్దరి బంధం ఏ తీరానికి చేరింది.. అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** తన సినిమా ప్రమోషన్లకు వచ్చిన ప్రతిసారీ ప్రేమకథ చేయమని ప్రేక్షకులు అడుగుతున్నారని.. వాళ్లు కోరినట్లే ఆ జానర్లో సినిమ్మ చేశానని.. ఇప్పుడు దీన్ని ఆదరించకపోతే మళ్లీ ప్రేమకథ చేయను అన్నట్లుగా మాట్లాడాడు 'మిస్ యు' సినిమా ప్రమోషన్లలో హీరో సిద్దార్థ్. ఐతే 'మిస్ యు' చూశాక ఇది ప్రేమకథ అంటే ఒప్పుకోవడానికి మనసు అంగీకరించదు. అసలు ప్రేమ భావనలే కలిగించని సోల్ లెస్ లవ్ స్టోరీ ఇది. ప్రేమ.. ఎడబాటు.. మళ్లీ ప్రేమ.. ఈ ఫార్మాట్లో చాలా మామూలుగా సాగిపోయే ఈ ప్రేమకథ ఒక్కటంటే ఒక్క సన్నివేశంలో కూడా ప్రేక్షకులకు ఫీల్ కలిగించదు. 'హాయ్ నాన్న'లో ప్రమాదంలో మెమరీ లాస్ కు గురయ్యే హీరోయిన్ పాత్రను హీరోగా మార్చి.. ఒక క్రైమ్ ఎలిమెంట్ ఏదో జోడించి దర్శకుడు ఈ కథతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచాలని చూశాడు కానీ.. తెర మీద ఒక్కటంటే ఒక్క సన్నివేశం ప్రేక్షకులను సర్ప్రైజ్ చేయలేకపోయింది. తెర మీద ఏదో జరిగిపోతున్నట్లు బ్యాగ్రౌండ్ స్కోర్ ద్వారా ఫీల్ తీసుకురావడానికి ప్రయత్నించారు తప్పితే.. కథాకథనాల్లో ఏమాత్రం ప్రత్యేకత లేని అతి సాధారణమైన సినిమా 'మిస్ యు'.

ఒక లవ్ స్టోరీలో ఓ జంట ఒక్కటవుతుంటే ప్రేక్షకులకు ముచ్చటేయాలి. వాళ్లు విడిపోతుంటే వారి గుండెలు కలుక్కుమనాలి. వాళ్లు మళ్లీ కలవాలనే తపన కలగాలి. 'మిస్ యు' సినిమా ఏ దశలోనూ ఈ రకమైన భావనలు కలిగించదు. అసలు హీరో హీరోయిన్ల మధ్య గొడవతో మొదలయ్యే ఈ ప్రేమకథ అక్కడి నుంచి ముందుకే కదలదు. ఇటు హీరో.. అటు హీరోయిన్ ఒకరినొకరు అసహ్యించుకోవడమే చూస్తాం తప్ప.. వారి మధ్య ప్రేమంటూ ఏమీ కనిపించదు. సడెన్ గా ఇద్దరికీ పెళ్లి జరిగిపోతుంది. ఇక ఇద్దరూ విడిపోవడానికి అయినా సరైన కారణం చూపిస్తారా అంటే అదీ లేదు. హీరోయిన్ చూసిన ఒక హత్యకు సంబంధించి కేసు పెడదాం రా అంటాడు హీరో. ఆమె నో అంటుంది. అంతే.. విడిపోదాం అంటాడు. విడిపోతారు కూడా. మళ్లీ వీళ్లిద్దరూ తిరిగి కలిసే సన్నివేశాలైనా బలంగా రాసుకున్నారా అంటే అదీ లేదు. తమ మధ్య ఎడబాటుకు కారణమైన హత్య కేసునే ఇద్దరూ టేకప్ చేసి బాధితుడికి న్యాయం జరిగేలా చేయడంతో కథ సుఖాంతం అయిపోతుంది. చివర్లో ఒకరి మీద ప్రేమను ఒకరు ఒలకబోస్తుంటే చాలా కృత్రిమంగా అనిపిస్తుందే తప్ప.. ప్రేక్షకుడు వారి ప్రేమను రవ్వంత కూడా ఫీల్ కాడు.ఒకప్పుడు ప్రేమకథలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన హీరో.. సిద్దార్థ్. అలాంటి హీరోతో ఆషికా రంగనాథ్ లాంటి అందమైన అమ్మాయి జోడీ కడితే.. ఓ మోస్తరు కథతో అయినా ప్రేక్షకులను ప్రేమ మైకంలో ముంచెత్తొచ్చు. కానీ 'మిస్ యు' అంటూ డెప్త్ ఉన్న టైటిల్ పెట్టి దర్శకుడు రాజశేఖర్ చాలా సాధారణమైన కథను నరేట్ చేశాడు. హీరోకు మెమొరీ లాస్ ప్రాబ్లం పెట్టి కథలో ఉత్కంఠ రేకెత్తించాలని చూశాడు కానీ.. అది ఏమాత్రం వర్కవుట్ కాలేదు. కథను ముందు వెనుక చెబుతూ .. స్క్రీన్ ప్లేలో వైవిధ్యం చూపించాలని ప్రయత్నిస్తే అది గందరగోళంగా తయారైంది. తెర మీద అసలేం జరుగుతోందో తెలియని అయోమయంలో ప్రేక్షకులు పడిపోతారు. హీరో హీరోయిన్ల మధ్య బంధాన్ని తెలియజేసే ట్విస్టు దగ్గర ప్రేక్షకులు ఆశ్చర్యపోవాలి కానీ.. ఏ స్పందనలూ లేకుండా నిస్తేజంగా మారిపోయారంటే దర్శకుడు ఈ కథను ఎంత నిరాసక్తంగా నరేట్ చేశాడో అర్థం చేసుకోవచ్చు. ఇటు ప్రేమ సన్నివేశాలూ పండక.. అటు క్రైమ్ ఎలిమెంట్ కూడా తేలిపోయి.. 'మిస్ యు' ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. 'చిన్నా' లాంటి సినిమాల్లో మెప్పించిన సిద్ధు.. ఈ సోల్ లెస్ లవ్ స్టోరీలో మాత్రం క్లూ లెస్ గా కనిపించాడు. అతడితో పాటు ఆషికాను కూడా దర్శకుడు వేస్ట్ చేశాడు. సిద్ధును ప్రేమకథల్లో చూడాలనుకుంటే.. నువ్వొస్తానంటే నేనొద్దంటానా లాంటి సినిమాలను రివైండ్ చేసుకోవచ్చు కానీ.. 'మిస్ యు' జోలికి మాత్రం వెళ్లకపోతే మంచిది.

**నటీనటులు:**'మిస్ యు' చూస్తున్నంతసేపు సిద్ధు ఏం చూసి ఈ కథను ఒప్పుకున్నాడనే సందేహం కలుగుతుంది. తనకేదో ప్రత్యేకమైన టేస్టు ఉన్నట్లుగా అతను మాట్లాడుతుంటాడు. ఒకప్పుడు అది నిజం కూడా. కానీ కథల ఎంపికలో అతడి జడ్జిమెంట్ పూర్తిగా దెబ్బ తిందని 'మిస్ యు' రుజువు చేస్తుంది. నటుడిగా కూడా సిద్ధు కొత్తగా ఏమీ ట్రై చేసింది లేదు. ఇంకా లుక్స్ బాగా మెయింటైన్ చేయడం తప్పితే అతను ఏ రకంగానూ మెప్పించలేదు. తన పాత్ర.. నటన అన్నీ చాలా సాధారణంగా అనిపిస్తాయి. 'నా సామి రంగ'లో ఆషికాను చూసి నోరెళ్లబెట్టిన వాళ్లు.. ఈ సినిమా చూసి షాకవుతారు. ఆమె పాత్ర అంత పేలవంగా అనిపిస్తుంది. తన స్క్రీన్ ప్రెజెన్స్ కూడా అంత బాగా అనిపించదు. తనను చూపించిన తీరే బాగా లేదు. హీరో స్నేహితుడి పాత్రలో కరుణాకరన్ పర్వాలేదు. జయప్రకాష్.. శరత్ లోహితశ్వ లాంటి ఆర్టిస్టులు ఏమాత్రం తమ ప్రత్యేకతను చూపించలేని విధంగా వారి పాత్రలు తయారయ్యాయి. సాంకేతిక వర్గం: విషయం లేని సినిమాకు ఎంత పేరున్న టెక్నీషియన్లు పని చేసినా పెద్దగా ఫలితం ఉండదనడానికి 'మిస్ యు' రుజువు. 'రన్ రాజా రన్'తో ఒక ఊపు ఊపిన జిబ్రాన్.. 'మిస్ యు'లో మినిమం ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. పాటలు.. నేపథ్య సంగీతం పూర్తిగా తేలిపోయాయి. మంచి పాటలు ఇచ్చే స్కోప్ కూడా ఈ కథ అతడికి ఇవ్వలేదనే అనిపిస్తుంది. వెంటకేష్ ఛాయాగ్రహణం పర్వాలేదు. నిర్మాణ విలువలు ఓకే. కథకుడు-దర్శకుడు రాజశేఖర్.. ఒక నిస్సారమైన స్క్రిప్టును అంతే డల్లుగా తెరపై ప్రెజెంట్ చేశాడు. అతడి రచన-దర్శకత్వ ప్రతిభ గురించి చెప్పడానికి ఏమీ లేదు.

# మహేష్-రాజమౌళి సినిమాలో ప్రియాంక చోప్రా?



మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా గాయకుడు, నటుడు నిక్ జోనాస్ ని పెళ్లాడి అమెరికాలో సెటిలయ్యాక కేవలం హాలీవుడ్ చిత్రాల్లో మాత్రమే నటిస్తోంది. సిటాడెల్ సీజన్- 1 లో నటించిన పీసీ ఇప్పుడు సీజన్ 2లో కూడా నటిస్తోంది. అయితే ప్రియాంక చోప్రా హిందీ చిత్రసీమకు తిరిగి వచ్చేదెప్పుడు? అంటూ అభిమానులు చాలా కాలంగా వేచి చూస్తున్నారు.ఇంతకుముందు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో 'జీలే జరా' చిత్రంలో నటించేందుకు సంతకం చేసింది. కానీ ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లలేదు. ఇందులో ఆలియా, కత్రిన లాంటి స్టార్లు కూడా నటించాల్సి ఉంది. కానీ మధ్యలోనే ఈ సినిమా ఆగిపోయింది. తాజా సమాచారం మేరకు ప్రియాంక చోప్రా ఒక సౌత్ సూపర్ స్టార్ సరసన నటించనుందని కథనాలొస్తున్నాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు- రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కనున్న భారీ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటించనుందని కథనాలొస్తున్నాయి. ఆ మేరకు ఫిలింఫేర్ తన కథనంలో ఈ వివరాల్ని వెల్లడించింది. ఈ సినిమా కోసం ఇప్పటికే మహేష్ తన మేకోవర్ తో సిద్ధంగా ఉన్నాడు. రాజమౌళి ఈ చిత్రాన్ని ఫారెస్ట్ అడ్వెంచర్ కేటగిరీలో అత్యంత భారీగా తెరకెక్కిస్తున్నారు. దాదాపు 1000 కోట్ల బడ్జెట్ తో రూపొందించే ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని సమాచారం. ప్రియాంక చోప్రా చివరిగా స్కై ఈజ్ పింక్ అనే చిత్రంలో నటించింది. చాలా గ్యాప్ తర్వాత మహేష్ - రాజమౌళి లాంటి క్రేజీ కాంబినేషన్ లో అవకాశం అందుకోవడం జాక్ పాట్ అనే చెప్పాలి. మహేష్ మూవీలో పీసీ అయితే మేకర్స్ అధికారికంగా దీనిని ధృవీకరించాల్సి ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM